Published from Kadapa RNI.NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

కడప KADAPA

సంపుటి:01 | సంచిక:197 | గురువారం | జూన్ 19, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.197 | Thursday | 19 June 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



2

కూటమి గెలిచాక వారిని ఊరు విడిచి వెళ్లిపోమన్నారు
- పల్నాడు జిల్లాలో జగన్



# చింతలపూడి నియోజకవర్గంలో చెలరేగిపోతున్న రేషన్ మాఫియా డాన్ "దయలేని దత్తు"

పూర్తి వివరాలు వచ్చే సంచికలో

దాని వెనుక ఉన్నది ఏ రామచంద్ర మహాప్రభో మరి?
ఆ నియోజకవర్గం నా అడ్డా
ఎదురొస్తే కొడతా బిడ్డా
లింగపాలెం కేంద్రంగా భారీ అక్రమ వ్యాపారం
కొట్లాటకు సహకరిస్తున్న శ్రీరాజ్ కుమార్ మాయమల్లి,తోపు శ్రీను, ధనాధన్ తంబీ
ముడుపుల మత్తులో అధికారులు
ఇంత జరుగుతున్న "దయలేని దత్తు"ను వదిలివేస్తున్న విజిలెన్స్,సివిల్ సప్లై అధికారులు.. ఎందుకని?
అందరికి వాటాలు ఇస్తున్నా... రేషన్ దందా అడ్డగోలుగా చేసుకుంటా..
ఇది "దయలేని దత్తు" బిగ్గర స్వరం
చింతలపూడిలో ఈ అక్రమ బియ్యం వ్యాపారి దయలేని దత్తును అడ్డుకునే అధికారే లేరా?.
కూటమి ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్న ఇంతేనా?
మంత్రి నాదెండ్ల మనోహార్ ఎంత కట్టడి చేసినా ఫలితం లేనట్లేనా?
చింతలపూడిలో రేషన్ మాఫియాను అరికట్టే వారే లేరా..
చూద్దాం అధికారులు ఈ అక్రమ దందాకు అడ్డుకట్ట వేస్తారో లేదో
ఎవరీ "దయలేని దత్తు"
చిన్నంపేట నుంచి చింతలపూడి వరకు ఎలా ఎదిగాడు..

మత్తెబాబి,ప్రజాభూమి స్పెషల్ కరెస్పాండెంట్ ఏలూరు నుంచి..

పంట ఉత్పత్తుల్ని వాణిజ్య కోణంలోనే చూడాలి
రైతులకు ఇబ్బంది కలగకుండా పంట ఉత్పత్తుల కొనుగోలు జరగాలి
పంట వివరాలు, పర్యవేక్షణకు సాంకేతికత వినియోగించండి
ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాలి
ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలు అమలు చేయండి
మామిడి, పొగాకు, కోకో పంటల మద్ధతు ధరలపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



# హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లల్లో వేగం పెంచండి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరతో పాటు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ ఏడాది హెచ్డీ బర్లీ పొగాకు 80 మిలియన్ కేజీల మేర ఉత్పత్తి వచ్చిందని సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటి వరకూ 27 మిలియన్ కేజీల మేర విక్రయాలు జరిగినట్టు అధికారులు తెలిపారు. మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్డీ బర్లి పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు వివరించారు. మరో 20 మిలియన్ కేజీల మేర పొగాకును ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్టు సీఎంకు అధికారులు తెలిపారు. బాపట్ల -3, గుంటూరు--2, పలనాడు -1, ప్రకాశం - 1 కొనుగోలు కేంద్రాలు ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని.. వీటి ద్వారా రేపటి నుంచే కొనుగోళ్లు ముమ్మరం చేస్తామని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు.

మిగతా 2లో



# కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో లోకేష్ భేటీ

న్యూఢిల్లీ: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను లోకేష్ వివరించారు. ఈనెల 21న విశాఖలో ప్రధాని మోదీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు గారి సుదీర్ఘ పాలన అనుభవం ఎపిని అభివృద్ధి బాటలో నడిపిస్తుంది, ఎపిలో డబుల్ ఇంజన్ సర్కారుకు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా పేర్కొన్నారు.

## ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో మంత్రి నారా లోకేష్ భేటీ..2లో




2

## యోగా దినోత్సవ వేడుకల్లో అందరూ పాల్గొనాలి



2

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్

వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని హామీ
ఇంటిపై తీసుకున్న రుణాన్ని తీర్చిన మంత్రి లోకేష్
బాలకోటిరెడ్డి సతీమణికి నెలనెలా ఆర్థికసాయం అందజేత

ప్రజాభూమి

## అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ట్రంప్‌తో ఏం మాట్లాడారో ప్రధాని మోదీ చెప్పాలి

న్యూఢిల్లీ:ఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఏం మాట్లాడారో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వివరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. మూడు దేశాల పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన వెంటనే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'పాకిస్థాన్ సైనికాధిపతి అసిమ్ మునీర్‌కు ట్రంప్ ఆతిథ్యం ఇవ్వడం భారత దౌత్య వ్యూహానికి పెద్ద దెబ్బ. పహల్గాం దాడికి ముందు రెచ్చగొట్టేలా ప్రకటనలు చేసిన మునీర్‌కు ట్రంప్ ఆతిథ్యంపై భారత్ అసంతృప్తిని టెలిఫోన్ సంభాషణలో మోదీ చెప్పి ఉండాల్సింది. కార్గిల్ యుద్ధం తర్వాత రివ్యూ కమిటీ ఏర్పాటు చేసినట్లే పహల్గాంపై కూడా రివ్యూ కమిటీ ఏర్పాటు చేయాలి. అప్పట్లో కార్గిల్ యుద్ధం ముగిసిన తర్వాత ఏర్పాటు చేసిన రివ్యూ కమిటీకి ప్రస్తుత విదేశాంగ మంత్రి జైశంకర్ తండ్రి కె.సుబ్రమణ్యమ్ నేతృత్వం వహించారు. వాణిజ్య ఒప్పందం పేరుతో భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిర్చినట్లు అమెరికా అధ్యక్షుడు చేస్తున్న వ్యాఖ్యలను పార్లమెంటులో ఖండించాలి' అని రమేశ్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

# సంపాదకీయం

## ఇవి తీసుకుంటే క్యాన్సర్ కు తలుపు తెరిచినట్టే!



మనం రోజూ తీసుకునే కొన్ని సాధారణ ఆహార పదార్థాలు తెలియకుండానే మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, కొన్నిసార్లు ప్రాణాంతక వ్యాధులకూ దారితీయవచ్చని నిపుణులు హెచ్చరి స్తున్నారు. ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధుల ముప్పును పెంచే కొన్ని ఆహారాల గురించి డాక్టర్ సేథి కీలక విషయాలు వెల్లడించారు. మనం ఇష్టంగా తినే కొన్ని పదార్థాలు ఎలా క్యాన్సర్‌కు ఆహ్వానం పలుకుతున్నాయో, వాటికి బదులుగా ఎలాంటి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నా యాలు ఎంచుకోవచ్చో ఆయన వివరించారు.

1. ప్రాసెస్ చేసిన మాంసం: క్యాన్సర్‌కు ఆహ్వానం

అధికంగా ప్రాసెస్ చేసిన మాంసం చూడటానికి ప్రోటీన్లు ఎక్కువగా ఉన్నట్లు, సులువుగా భోజనం పూర్తి చేయడానికి అనుకూలంగా కనిపించవచ్చని చాలామంది భావిస్తుంటారు. అయితే, ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ఇలాంటి మాంసాలను గ్రూప్ 1 క్యాన్సర్ కారకాలుగా వర్గీకరించిందని డాక్టర్ సేథి గుర్తుచేశారు. అంటే, ఇవి క్యాన్సర్‌కు, ముఖ్యంగా పెద్దప్రేగు క్యాన్సర్‌కు కారణమ వుతాయని బలమైన ఆధారాలున్నాయని ఆయన వివరించారు. ఈ మాంసాలలో వాడే నైట్రేట్లు, ప్రిజర్వేటివ్‌లు పేగుల లోపలి కణాలను దెబ్బతీసి, క్యాన్సర్ కారక మార్పులను ప్రోత్సహిస్తాయని డాక్టర్ సేథి హెచ్చరించారు. వీటికి బదులుగా, ఇంట్లో వండిన లీన్ మీట్ (ఉదాహరణకు గ్రిల్డ్ చికెన్) లేదా పప్పుధాన్యాలు, కాయధాన్యాల వంటి మొక్కల ఆధారిత ప్రోటీన్లను తీసుకోవడం మేలని సూచిం చారు. ఇవి శరీరంలో మంటను తగ్గించ డంతో పాటు, పేగుల ఆరోగ్యాన్ని కాపాడే ఫైబర్, యాంటీఆక్సి డెంట్లను అందిస్తా య ని తెలిపారు.

2. చక్కెర పానీయాలు: క్యాన్సర్ కణాలకు నిశ్శబ్దంగా ఇంధనం శక్తిని త్వరగా అందిం చేవిగా, మూడ్ మార్చేవి గా భావిం చి చాలామంది కార్బొనేటెడ్ శీతల పానీ యాలు, కృత్రిమ రుచులు కలిపిన డ్రింకు లను సేవిస్తుంటారు. అయితే, చక్కెర అధికంగా ఉండే ఈ పానీయాలు రక్తంలో చక్కెర స్థాయిలను అమాంతం పెంచడమే కాకుండా, దీర్ఘకాలిక వాపునకు కారణమై క్యాన్సర్ వృద్ధిని వేగవంతం చేస్తాయని డాక్టర్ సేథి నొక్కిచెప్పారు. ఇలాంటి పానీయాలను తరచుగా తీసుకోవడం వల్ల రొమ్ము, క్లోమ, పెద్దప్రేగు క్యాన్సర్ల వంటి ఊబకాయం సంబంధిత క్యాన్సర్ల ముప్పు పెరుగుతుందని ఆయన తెలిపారు. వీటికి బదులుగా, తాజా కొబ్బరి నీరు, ఇంట్లో తయారుచేసిన పండ్ల రసాలు (చక్కెర కలపనివి), లేదా హెర్బల్ టీలు తాగడం వల్ల దాహం తీరడమే కాకుండా శరీరానికి చక్కెర భారం తగ్గుతుందన్నారు.

ఇవి యాంటీఆక్సిడెంట్లు, హైడ్రేషన్ అందించి కణాల మరమ్మత్తుకు, రోగనిరోధక శక్తికి తోడ్పడతాయని వివరించారు.

3. నూనెలో బాగా వేయించిన ఆహారాలు: ప్రతి ముద్దలోనూ మంట

కారం కారంగా ఉండే సమోసా లేదా గుప్పెడు ఫ్రెంచ్ ఫ్రైస్ వంటివి చాలామందికి ఇష్టమైన చిరుతిళ్లు. వీటిని తిన్నప్పుడు కలిగే తృప్తితో ఎలాంటి హాని ఉండదనుకుంటారు. కానీ, నూనెలో బాగా వేయించిన పదార్థాలు, ముఖ్యంగా ఒకే నూనెను మళ్లీ మళ్లీ వాడి వేయించడం వల్ల అక్రిలమైడ్ అనే రసాయనం ఏర్పడుతుం దని డాక్టర్ సేథి తెలిపారు. ఇది శరీరంలో మంటను ప్రేరేపించి, క్యాన్సర్ ముప్పును పెంచుతుందని ఆయన హెచ్చరించారు. తరచుగా డీప్-ఫ్రైడ్ ఆహారాలు తినడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి, దీర్ఘకాలిక వాపు సమస్యలు తలెత్తుతాయని, ఇవి క్యాన్సర్ వృద్ధి చెందడానికి అనుకూలమైన వాతావ రణాన్ని కల్పిస్తాయని వివరించారు. వీటికి ప్రత్యామ్నాయంగా, కూరగాయలు, స్నాక్స్‌ను బేకింగ్ లేదా ఎయిర్-ఫ్రైయింగ్ చేసుకోవడం ద్వారా నూనె వాడకాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని, రుచి కూడా బాగుంటుందని సూచించారు. ఆలివ్ నూనెతో తక్కువ నూనెలో వేయించుకోవడం, లేదా రోస్ట్ చేసిన కూరగాయలను ఎక్కువగా తీసుకోవడం వల్ల విషతుల్యమైన పదార్థాలు శరీరంలోకి చేరకుండా ఉంటాయని ఆయన అన్నారు.

4. మాడిపోయిన లేదా బొగ్గులా మారిన మాంసం: గ్రిల్లింగ్ లోపమే కాదు, అంతకంటే ఎక్కువ

బొగ్గుల మీద కాల్చిన మాంసం నుండి వచ్చే పొగ వాసన, రుచి చాలామందికి నచ్చుతుంది. అయితే, మాంసాన్ని అతిగా ఉడికించినప్పుడు లేదా అది మాడిపోయిన ప్పుడు, అందులో హెటెరోసైక్లిక్ అమైన్‌లు (HCAలు), పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్‌లు (PAHలు) అనే హానికర మైన రసాయనాలు ఉత్పత్తి అవుతాయని డాక్టర్ సేథి హెచ్చరించారు. ఇవి మన శరీరంలోని డీఎన్ఏను దెబ్బతీస్తాయని, డీఎన్ఏ పదేపదే దెబ్బతినడం క్యాన్సర్ అభివృద్ధికి దారితీస్తుందని ఆయన వివరించారు. అధిక ఉష్ణోగ్రత వద్ద గ్రిల్ చేయడానికి బదులుగా, తక్కువ మంటపై నెమ్మదిగా ఉడికించడం (స్లో కుకింగ్), ఆవిరిపై ఉడికించడం (స్టీమింగ్), లేదా బేకింగ్ వంటి పద్ధతులు అనుసరించడం మంచిదని సూచించారు. ఒకవేళ గ్రిల్లింగ్ తప్పనిసరి అయితే, మాంసాన్ని ముందుగా మారినేట్ చేయడం వల్ల హానికరమైన సమ్మేళనాలు ఏర్పడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. రోజ్‌మేరీ, థైమ్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే మూలికలను కలపడం కూడా సహాయపడుతుందని ఆయన అన్నారు.

5. ఆల్కహాల్: హార్మోన్ల సంబంధిత క్యాన్సర్లకు తెలిసిన ముప్పు

గుండె ఆరోగ్యానికి రోజుకో గ్లాస్ వైన్ మంచిదని కొందరు అంటుంటారు. అయితే, ఆల్కహాల్‌ను మితంగా తీసుకున్న ప్పటికీ, రొమ్ము, కాలేయ క్యాన్సర్ వంటి హార్మోన్ల సంబంధిత క్యాన్సర్ల ముప్పు పెరుగుతుందని డాక్టర్ సేథి స్పష్టం చేశారు. ఆల్కహాల్ శరీరంలోని ఈస్ట్రోజెన్ స్థాయిలను మార్చడమే కాకుండా, డీఎన్ఏ మరమ్మత్తులో కీలక పాత్ర పోషించే ఫోలేట్ వంటి ముఖ్య పోషకాలను శరీరం గ్రహించే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని ఆయన వివరించారు. ఆల్కహాల్‌కు బదులుగా, కంబుచా (నాన్-ఆల్కహాలిక్), బీట్‌రూట్ కంజి లేదా దానిమ్మ రసం వంటి పులియబెట్టిన పానీయాలు రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని సూచించారు. ఈ ప్రత్యామ్నాయాలలో ప్రోబయోటిక్స్, పాలీఫెనాల్స్ పుష్కలంగా ఉంటాయని, ఇవి పేగుల ఆరోగ్యాన్ని, రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు.

# హెచ్చీ బర్లీ పొగాకు కొనుగోళ్లల్లో వేగం పెంచండి

మొదటిపేజీ తరువాయి

కొనుగోళ్ల కేంద్రాల వివరాలను, సంబంధిత సమాచారాన్ని ప్రతీ పొగాకు రైతుకు అందివ్వాలని సీఎం ఆదేశించారు.ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలు అమలు చేయండి పామ్ ఆయిల్ పై సుంకం తగ్గింపు, మ్యాంగో పల్ప్ పై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు. పండించిన పంటకు సరైన ధర దక్కాలంటే.. ఆ పంటకు మార్కెట్టులో ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతులకు ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రస్తుతం మామిడికి ఒక్కో కిలోకు రూ.4 చొప్పున అదనంగా మద్దతు ధర ఇస్తున్నామని.. ప్రాసెసింగ్ యూనిట్లు రూ.8కి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఏడాదిలో కోకో 12 వేల మెట్రిక్ టన్నుల మేర ఉత్పత్తి వచ్చిందని అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటికే 10 వేల మెట్రిక్ టన్నుల మేర విక్రయం కూడా జరిగినట్టు తెలిపారు. ప్రతీ రోజూ 80 నుంచి 100 మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. జూలై మొదటి వారానికి మిగిలిన ఉత్పత్తిని కూడా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పండ్లకు సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్లను మరిన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

అంతర్జాతీయ మార్కెట్ కు అవసరమైనట్టుగా ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలను అమలు చేయాల్సిందిగా సీఎం సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్నారు'

# ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో మంత్రి నారా లోకేష్ భేటీ



న్యూఢిల్లీ: ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. తన పర్యటనలో భాగంగా నారా లోకేష్ భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివ రిం చారు. మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరారు.దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని ఉపరాష్ట్రపతికి మంత్రి లోకేష్ తెలిపారు. దీనికి ఉపరాష్ట్రపతి ధన్కర్ స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై ధన్కర్ వాకబు చేయగా, రూ.64వేల కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించామని, పనులు వేగంగా పూర్తిచేస్తామని లోకేష్ చెప్పారు.ఈనెల 21వతేదీన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో ప్రధాని నరేంద్రమోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమంతో చరిత్ర సృష్టించబోతోందని చెప్పారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని తాను ఎంచుకున్నానని లోకేష్ చెప్పగా, తాను కూడా తొలిసారి పరిచయం లేని నియోజకవర్గాన్నే ఎంచుకొని పోరాడానని ధన్కర్ అన్నారు.ఈ సందర్భంగా 226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర తాను చేసిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలను కళ్లకుకడుతూ రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఉపరాష్ట్రపతికి అందజేశారు. పాదయాత్ర ద్వారా ఏపి ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను ఉపరాష్ట్రపతి ధన్కర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, కేశినేని చిన్ని, పెమ్మసాని చంద్రశేఖర్, బస్తిపాటి నాగరాజు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్, శబరి పాల్గొన్నారు.

# యోగా దినోత్సవ వేడుకల్లో అందరూ పాల్గొనాలి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ), విశాఖపట్నం ఫీల్డ్ ఆఫీస్ ఆధ్వర్యంలో 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాలతాంబ విద్యానికేతన్లో ప్రీ-ఈవెంట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జూన్ 21, 2025న విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో నిర్వహించబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమానికి ఇది ముందస్తు ప్రారంభంగా నిలిచింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజేందర్ చౌదరి, ఐఐఎస్, అదనపు డైరెక్టర్ జనరల్ ఆంధ్రప్రదేశ్ (రీజియన్), ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది భారత దేశం నుండి ప్రపంచానికి అందించిన విలువైన సంపద అని ఇది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సుకు పునాది వేసే ప్రక్రియ అని అన్నారు. యువతలో ఆరోగ్యవంతమైన జీవనశైలికి, అభివృద్ధికి యోగా ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో "సమతుల్య జీవనం కోసం యోగా" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ప్రొఫెషనల్ యోగా శిక్షకుల నేతృత్వంలో ప్రత్యక్ష యోగా ప్రదర్శనని నిర్వహించారు. పాల్గొన్న విద్యార్థులకు సీబీసీ తరపున టీ-షర్టులు, యోగా సంబంధిత పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.సమగ్ర ఆరోగ్యం, శాంతి, సామాజిక ఐక్యతకు యోగా దోహదపడుతుందన్న విషయాన్ని ప్రముఖంగా ప్రస్థావిస్తూ, యువతను యోగాభ్యాసం వైపు ప్రోత్సహించడంలో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సంకల్పాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది. శ్రీరామ మూర్తి కందాళ, ఐఐఎస్, ఎఫ్పీవో – సీబీసీ విశాఖపట్నం, సునీల్ మహంతి (కరస్పాండెంట్), డా. జీపీఆర్ కృష్ణ (జనరల్ మేనేజర్, మాలతాంబ విద్యానికేతన్), విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతిః

కార్యకర్తే అధినేత అనే మాటను శిరసావహిస్తూ ఆపదవేళ వారికి అన్ని విధాల అండగా నిలుస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. గత ప్రభుత్వ పాలనలో వైసీపీ రౌడీ మూకల దాడిలో దారుణహత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి పెద్దకొడుకులా జీవితాంతం అండగా ఉంటాననే హామీని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారు. దివంగత వెన్నా బాలకోటిరెడ్డి ఇంటిపై తీసుకున్న రుణాన్ని మంత్రి లోకేష్ తీర్చారు. ఆయన సతీమణి వెన్నా నాగేంద్రమ్మకు నెలనెలా ఆర్థికసాయం అందజేస్తూ ఇంటికి పెద్దకొడుకులా అండగా నిలిచారు.

పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల బాధ్యత తీసుకున్న మంత్రి లోకేష్అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాల పాటు పార్టీ కోసం కష్టపడి పనిచేశారు. ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. దీనిని ఓర్చుకోలేని వైసీపీ గూండాలు అప్పటి వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న బలాకోటిరెడ్డిని తుపాకీతో కాల్చిచంపారు. హత్యకు ఆరు నెలల ముందు కూడా కత్తులతో దాడికి తెగబడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత నెల 21వ తేదీన బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలుపించుకున్న మంత్రి లోకేష్.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో పార్టీ కోసం జీవితాంతం కష్టపడిన వెన్నా బాలకోటి రెడ్డి కుటుంబానికి పెద్దకొడుకులా జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల బాధ్యత తీసుకున్న మంత్రి లోకేష్ నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశమవుతున్నారు. ఉండవల్లి నివాసంలోనూ కార్యకర్తలను నేరుగా కలుసుకుని వారికి అండగా నిలుస్తున్నారు.

# కూటమి గెలిచాక వారిని ఊరు విడిచి వెళ్లిపోమన్నారు.. పల్నాడు జిల్లాలో జగన్

**పల్నాడు జిల్లా రెంటపాళ్లలో మాజీ సీఎం జగన్ పర్యటన**

**ఆత్మహత్య చేసుకున్న ఉపసర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబానికి పరామర్శ**

**ఏపీలో అభివృద్ధి, సంక్షేమం లేవని, 'రెడ్ బుక్ రాజ్యాంగం' నడుస్తోందని విమర్శ**

**నాగమల్లేశ్వరరావును బెదిరించిన సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



ప్రజాభూమిప్రతినిధి,పల్నాడు:-

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామానికి చెందిన కోర్లకుంట వెంకటేశ్వరరావు కుటుంబానికి జరిగిన అన్యాయమే దీనికి నిదర్శనమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన రెంటపాళ్లలో పర్యటించి, ఆత్మహత్యకు పాల్పడిన నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకుముందు నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు.గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజున రెంటపాళ్ల ఉపసర్పంచ్‌గా ఉన్న నాగ మ ల్లేశ్వర రావుపై తెలుగుదేశం, జనసేన నాయకులు తప్పుడు ఆరోపణలు చేశారని జగన్ ఆరోపించారు. ఆ ఆరోపణలతో పోలీసులు ఆయనను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి తీవ్రంగా అవమానించారని అన్నారు. ఎన్నికల్లో కూటమికి అనుకూల ఫలితాలు వచ్చిన తర్వాత నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడులు చేసి, ఊరు విడిచి వెళ్లిపోవాలని, లేకపోతే రౌడీ షీట్ తెరుస్తామని స్వయంగా సీఐ బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు."జూన్ 5వ తేదీ రాత్రి పోలీసులు నాగమల్లేశ్వరరావును వదిలిపెట్టగా, ఆయన నేరుగా గుంటూరులోని తన సోదరుడి ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి తన తండ్రి వెంకటేశ్వరరావుకు ఫోన్ చేసి, పోలీసులు తనను బెదిరించిన తీరును వివరించారు. పోలీ సుల వేధింపుల వల్లే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. తండ్రి ఎంత ప్రయత్నించినా కుమారుడిని కాపాడుకోలేకపోయారు" అని జగన్ ఆవేదనగా చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి గానీ, సంక్షేమం గానీ కనిపించడం లేదని, కేవలం 'రెడ్ బుక్ రాజ్యాంగం' మాత్రమే అమలవుతోందని జగన్ విమర్శించారు. "రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయనడానికి ఈ ఆంక్షలే నిదర్శనం. ఎన్నికల ఫలితాల సమయంలో తమకు అనుకూలమైన పోలీసు అధికారులను నియమించుకుని, కూటమిని గెలిపించుకోవడానికి అనేక అన్యాయాలకు పాల్పడ్డారు. ఈ విషయం ఈ ప్రాంత ప్రజలందరికీ తెలుసు" అని అన్నారు.నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఆయన తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. "నాగమల్లేశ్వరరావును బెదిరించిన ఆ సీఐపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? భార్య, కుమార్తె ఉన్న నాగమల్లేశ్వరరావు కుటుంబానికి చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు? ఘటన జరిగి ఏడాది గడిచినా ఆ కుటుంబం ఇంకా శోకంలోనే ఉంది" అని జగన్ ప్రశ్నించారు.

ఇదే నియోజకవర్గంలో లక్ష్మీనారాయణ అనే మరో వైఎస్సార్‌సీపీ కార్యకర్త కూడా పోలీసుల వేధింపులు భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడని, ప్రస్తుతం ఆయన చావుబతుకుల మధ్య ఉన్నాడని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజాభూమి


## పేదలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే పంచకచర్ల రమేష్

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ క్యాంప్ కార్యాలయంలో 6,79,806 లక్షల రూపాయల సీఎం సహాయనిధి ద్వారా లబ్ధి పొందిన 13 మంది లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు చెక్కులను జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు అందజేసారు.ఈ సందర్భంగా ప్రతి పేదవాడికి సీఎం సహాయనిధి ఎంతగానో భరోసా ఇస్తుందని ఆరోగ్యశ్రీ వర్తించని అనేక మంది పేదలకు సీఎం సహాయనిధి ద్వారా సహాయాన్ని అందజేస్తూ సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షులు డిబిఎల్ నాయుడు , కంచిపాటి మధుగారు, జనార్ధన శ్రీకాంత్ ,పిన్నింటి పార్వతి , ఆది బాబు , కాకి బాబు , దాట్ల మధుగారు, గంతకూరు శివ ,సబ్బవరం వైస్ ఎంపీపీ ఝాన్సీ రాణి , వాయుపత్ర రాము , ముత్యాల పాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు , గల్లా శ్రీనివాసరావు , అల్లా తాతారావు , కళ్ళ వరలక్ష్మి ,కర్రి శివ , గొర్లి అప్పారావు , ఆర్ఎస్ నాయుడు , సదరం భీమేశ్వరరావు , నీటిపల్లి మహేష్ , బొడ్డు అప్పలరాజు , రాపర్తి కృష్ణమోహన్ , బైలపూడి హర గోపాల్ , నక్క శ్రీనివాసరావు , చిన్నారావు , పర్రి శివ గొరపల్లి సత్య రావు , సంతోష్ , భీష్మ మొదలగు పెందుర్తి నియోజకవర్గం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాంధ్ర విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే గణబాబు

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయం నందు 90 మరియు 89 వార్డులు మరియు వార్డు కూటమి నాయకుల తో కోఆర్డినేషన్ మీటింగ్ లో ఎమ్మెల్యే గణబాబు తో పాటు మెప్మా డైరెక్టర్స్ తేజ్ భరత్, అబ్జర్వర్ పులవర్తి నాని , అనకాపల్లి బీజేపీ అధ్యక్షులు పరమేశ్వరరావు పాతపట్నం జనసేన నాయకులు చైతన్య, గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, 90 వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ పాల్గొని యాగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 90 వార్డ్ ఎలమంచిలి ప్రసాద్, 89వ వార్డు అధ్యక్షులు బొడ్డేటి విజయ్, 90 వార్డ్ అధ్యక్షులు అరుణ్, కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు..

ప్రజా భూమి ప్రతినిధి
విశాఖపట్నం



ఈనెల 21న విశాఖ వేదికగా జరగనున్న యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి బుధవారం నర్సీపట్నంలోని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు స్వగృహంలో నాయకులు మరియు నాలుగు మండల ఎమ్మార్వోలతో జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సి.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు, స్పీకర్ అయ్యన్నపాత్రునితో కలిసి పాల్గొన్నారు.

## ఏడాది పాలన వైఫల్యమే

### వైసిపి పశ్చిమ క్లస్టర్ అధ్యక్షులు కేసరి కృష్ణా రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో వైఫల్యాలను ఎండగ డుతూ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ రూపొందించిన పుస్తకాన్ని రాష్ట్ర వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు, మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బుధవారం నాడు పశ్చిమలోని 40, 41, 42, 43, 45 డివిజన్ ల క్లస్టర్ అధ్యక్షుడు కేసరి కృష్ణారెడ్డి ఊర్మిళ నగర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఆయా డివిజన్ల కార్పొరేటర్ లు, నాయకులతో కలిసి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పశ్చిమ కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయ రెడ్డి, ఇర్ఫాన్, , బాపతి కోటిరెడ్డి నాయకులు దొడ్డ రాజశేఖర్ రెడ్డి , పోతిరెడ్డి సుబ్బారెడ్డి , శరగడ శంకర్ రెడ్డిగ కంది శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించండి

ప్రజాభూమి ప్రతినిధి,రాయచోటి:



అన్నమయ్య జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సాధికారిక అధికారిగా రాధిక ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టడంతో నేడు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం నందు అన్నమయ్య ఎస్సీ ,ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, బండకింద మనోహర్ లు మర్యాదపూర్వకంగా కలిసి దృశాలువ కప్పి , బొకే ఇచ్చి సత్కరించారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు ,బండకింద మనోహర్ లు మాట్లాడుతూ జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ లల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించి , జిల్లాలో వసతి గృహాల లో జరుగుతున్న మరమ్మతుల పనులను వేగవంతం చేసి నాణ్యమైన విద్యతోపాటు, మౌలిక వసతులను విద్యార్థులకు అందించాలని అలాగే జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నుంచి వచ్చే కాంపొజేషన్ త్వరగా మంజూరు అయ్యేందుకు తమరు కృషి చేయాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు తల్లికి వందనం పథకం అందరికీ వచ్చేందుకు కృషి చేయాలి డీడీ ని కోరడంతో అందుకు డిడి రాధిక జిల్లాలో నా పరిధిలో కి వచ్చేటువంటి సమస్యలను నా దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని తెలిపినట్లు వీరు తెలిపారు.

## విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### పిఐబి అదనపు డైరెక్టర్ జనరల్ రాజిందర్ చౌదరి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వివిధ శాఖల అధికారులకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోఅదనపు డైరెక్టర్ జనరల్ రాజిందర్ చౌదరి సూచించారు.బుధవారం విశాఖపట్నంలోని ఆల్ ఇండియా రేడియో కార్యాలయంలో జరిగిన ఇంటర్ మీడియా పబ్లిసిటీ కోఆర్డినేషన్ కమిటీ సమావేశానికి రాజిందర్ చౌదరి అధ్యక్షత వహించారు. జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025 ను విజయవంతం చెయ్యడం గురించి వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల విభాగాలకు చెందిన కీలక అధికారులతో చర్చించారు. అలాగే మీడియా, సోషల్ మీడియాను ఉపయోగించుకొని యోగ డే కార్యక్రమంలో ఎక్కువ మంది పాల్గొనేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో , సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ , ఇండియా పోస్ట్, ఇండియన్ రైల్వేస్, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ , దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో విభాగాల అధికారులతో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.అంతర్జాతీయ యోగా డే ప్రచారంలో భాగంగా బుధవారం సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ , విశాఖపట్నంలోని మలతాంబ విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన యోగా సెషన్‌కు ముఖ్య అతిధిగా సూపరింటెండెంట్ అదనపు డైరెక్టర్ జనరల్ రాజిందర్ చౌదరి హాజరయ్యారు. యోగా సెషన్‌లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి రాజిందర్ చౌదరి మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో యోగా చాలా ముఖ్యమైనదని, పాఠశాల రోజుల నుండే యోగా సాధన అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులలో ఒత్తిడిని తగ్గించడంలో, మానసికంగా, శారీరకంగా ఆరోగ్యకరమైన తరం తయారు కావడానికి యోగ సహాయపడుతుందని చెప్పారు.

## నన్నయ మెగా యోగాంధ్రకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్: 16123 మందితో మెగా యోగాంధ్ర విజయవంతం

### వర్సిటీ చరిత్రలో అతిపెద్ద ప్రోగ్రామ్ గా మెగా యోగాంధ్ర
### వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ చరిత్రలో అతిపెద్ద ప్రోగ్రామ్ గా మెగా యోగాంధ్ర కార్యక్రమం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ను సృష్టించిందని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు. బుధవారం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మెగా యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై నన్నయ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన చేసి బెలున్స్ ను వదిలి మెగా యోగాంధ్రను ప్రారంభించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు హాజరై యోగాసనాలు చేశారు. ప్రధాన వేదికతో పాటు మరో నాలుగు వేదికల నుండి శ్రీరాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కనవరం వారి బృందం ప్రభుత్వం నిర్దేశించిన యోగాసనాలు ప్రోటోకాల్ ప్రకారం చేయించి వాటి ఉపయోగాలు తెలియజేశారు. తడసనా, వృక్షాసన, పద-హస్తసన, అర్ధ చక్రాసన, త్రికోణాసనం, భద్రాసన, వజ్రాసనం, అర్ధ ఉస్ట్రాసన, ఉత్తాన మండూకసన వంటి యోగాసనాలను విద్యార్థులతో చేయించారు.ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మే 21 వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగా మెగా యోగాంధ్ర ప్రోగ్రామ్ ను నిర్వహించామని, నన్నయ విశ్వవిద్యాలయ కుటుంబమంతా ఏకమై యోగాంధ్ర ప్రోగ్రామ్ ను విజయవంతం చేశారని చెప్పారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎక్కువ అనుబంధ కళాశాలలతో అతిపెద్ద విశ్వవిద్యాలయంగా పేరొందిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 16,123 మంది విద్యార్థులతో మెగా యోగాంధ్ర ప్రోగ్రామ్ ను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారికంగా రాష్ట్రంలో విద్యార్థులు చేసిన అతిపెద్ద యోగా ప్రదర్శన గా నమోదు చేసిందని, నన్నయ చరిత్రలో యోగాంధ్ర ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు వీసీ గా తనకు అప్పగించిన బాధ్యతలను త్రికరణశుద్ధిగా నెరవేర్చి, విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, శారీరక మానసిక రుగ్మతలు దూరమవుతాయని తెలిపారు. మెగా యోగాంధ్ర ప్రోగ్రామ్ తో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి మరో రికార్డ్ సొంతం కావడం ఆనందంగా ఉందని తెలియజేశారు. యోగాంధ్ర ప్రోగ్రామ్ ను అత్యంత విజయవంతం కావడానికి సహకరించిన విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది మరియు అనుబంధ కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్ ముఖ్యంగా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. తరువాత తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్టును సంస్థ నిర్వాహకులు వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ కి అందజేసి అభినందించారు. ఆరోగ్యకరమైన మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన వీసీ ప్రసన్నశ్రీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విజయవంతంగా మెగా యోగాంధ్ర ప్రోగ్రామ్ ను నిర్వహించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన వీసీ ప్రసన్నశ్రీ కి విశ్వవిద్యాలయ అధికారులు, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, విశ్వవిద్యాలయ అధికారులు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నాయకులు డా.రాయుడు సి.కె., తాతా వెంకట వరప్రసాద్ మరియు అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి..

**యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసం కలిగి ఉంటారు..**

**అన్ని శారీరిక, మానసిక రుగ్మతలకు సమాధానం ఎకైక మార్గం నిత్య యోగ సాధన**

**జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి.**

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం



ప్రతినిత్యం యోగ సాధన చేయడం వల్ల అనేక శారీరక రుగ్మతలకు సంబంధించిన సరైన సమాధానం చెప్పవచ్చని జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామమూర్తి అన్నారు. బుధవారం ఉదయం ఆర్ట్స్ కళాశాల సమీపంలో గ్రాంట్ ట్రంక్ రహదారి లో రెసిడెన్షియల్, ఆయుష్ శాఖ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా డి ఆర్వో టి సీతారామ మూర్తి మాట్లాడుతూ, ప్రతినిత్యం యోగ సాధన క్రమం తప్పకుండా చేయడం వలన మనసు ఎంతో మానసిక ఉల్లాసం కలిగి శరీరం తెలుగు అవుతుందన్నారు. తద్వారా రక్త ప్రసరణ సాఫీగా జరిగి నాడీ వ్యవస్థ బాగా పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా యువతతో పాటు వయసు మీద పడిన మధ్య వయస్కులు, వృద్ధులు క్రమం తప్పకుండా యోగ సాధన చేయడం వలన మందులకు దూరంగా ఉండవచ్చు అని ఆయన తెలియజేశారు. శవాసనం శవ సాధనను తంత్రంలో



అతి ముఖ్యమైన్నారు. అత్యంత కష్టమైన మరియు అత్యంత రహస్యమైన ఆచారాలలో ఒకటిగా పరిగణిస్తారు అని ఆయన అన్నారు. సాధనలో నాలుగు దశలు ఉన్నాయి బ్రహ్మ సాధన, ధ్యాన ధారణ, మంత్రోచ్ఛారణ మరియు స్తోత్రాలు, విగ్రహారాధన వంటివి ఉన్నట్లు తెలిపారు. బ్రహ్మ భావనతో ఆధ్యాత్మిక సాధన చేసినప్పుడు, ఆ ప్రకృతిబ్రహ్మ సాధన అని పిలుస్తారు, ఇది ధ్యానం యొక్క పరిపూర్ణ విధానం అంటారు. క్రమం తప్పకుండా వేకు జామున యోగ సాధనకు సిద్ధమై యోగ ప్రక్రియ పూర్తి చేసుకుంటే వత్తిడి నుంచి , బిపి వంటి శారీరక మానసిక ఒత్తిడి లకు దూరంగా ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు.సాధన కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు , ఆయుష్ వైద్యులు డాక్టర్ కె.సీహెచ్. రమేష్, ఆయుష్ నోడల్ అధికారి పి. కెజియా, డా అల్లూరి రామలింగయ్య ప్రభుత్వ హోమియో కళాశాల ప్రిన్సిపల్ డా కెవివిఎస్ సత్య కుమార్, సూపరింటెండెంట్ పీవీవీఎస్ ఎన్ చౌదరీ, ఇతర శాఖల అధికారులు, వైద్యాధికారులు , బ్రహ్మ కుమారి సిస్టర్స్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆయుష్ , వైద్య ఆరోగ్య, హోమియో వైద్యులు, విద్యార్థులు , యోగా సాధకులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో అభివృద్ధి వైపు అడుగులు- నగరంలో రూ. 250 కోట్లతో అభివృద్ధి పనులు

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**- 50వ డివిజన్ భాస్కరనగర్లో రూ. 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 50వ డివిజన్ భాస్కర నగర్ రెడ్డి ప్లాజా వద్ద రూ. 15 లక్షలతో చేపట్టి సీసీ రోడ్డు నిర్మాణం పనులను టీడీపీ నాయకులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, మరుకుర్తి రవి యాదవ్, హరి బెనర్జీ, చింతపల్లి నాని, కాంట్రాక్టర్ రవి తదితరులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ భాస్కర్ నగర్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మైనర్ డ్రైనేజీలను మేజర్ డ్రైనేజీలుగా అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ ప్రాంతంలో రోడ్లు వేసి చాలా ఏళ్ళ అయ్యిందని, వాటిని కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకర రాజమహేంద్రవరం కోసం నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తున్నామన్నారు. నగరంలో ఏ ప్రాంతంలో చూసినా ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజల ఆలోచనలకు తగ్గట్టు వారికి ఏ అభివృద్ధి కావాలో ఆ పనులు మాత్రమే చేయడం జరుగుతోందన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక నగరంలో సుమారు రూ. 250 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నగరాభివృద్ధే ధ్యేయంగా తాము పని చేస్తున్నామన్నారు. రాజమండ్రి సిటీలో అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపడుతున్నామని, రోడ్లు కాలువలు నిర్మిస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జెఎన్ రోడ్డు వంటి ప్రధాన మార్గాల్లోనే అవసరం లేక పోయినా డివైడర్లు, ఫుట్ పాత్ లు నిర్మించారని



మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన పదకొండు నెలల్లో తాము మార్పు చేసి చూపించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. రాజమండ్రి నగర ప్రజల 15 ఏళ్ళ కల సాకారం చేసేందుకు గోదావరి గట్టున రివర్ ఫ్రంట్ పనులు జరుగుతున్నాయన్నారు. నగరంలోని 35 పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం కోసం తాము కృషి చేస్తున్నామన్నారు. ఏది ఏమైనా గ్రీన్ రాజమండ్రి – ఆరోగ్య రాజమండ్రిని ప్రజలు త్వరలోనే చూస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పార్కుల అభివృద్ధి పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాజమండ్రి చరిత్ర భవిష్యత్తులో నిలిచిపోయేలా కూటమి అభివృద్ధి పనులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మానవీయ కోణంలో కొల్లేరు సమస్యకు పరిష్కారం చూపండి.

**కేంద్ర కమిటీకి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి.**

**సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీకి తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా సమగ్ర నివేదిక సమర్పించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్..**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



దీర్ఘకాలికంగా నెలకొన్న కొల్లేరు సమస్యకు మానవీయ కోణంలో శాశ్వత పరిష్కారం చూపించాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర కమిటీకి విజ్ఞప్తి చేశారు. కొల్లేరు సమస్యను అధ్యయనం చేసేందుకు మూడు రోజుల పర్యటనలో భాగంగా ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో బుధవారం వినతులు స్వీకరించిన సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా సమగ్ర నివేదిక సమర్పించారు. కొల్లేరు ప్రాంత వాసులు తమ జీవనోపాధి కొరకు వారి కోరిక మేరకు జిరాయితి, డి. ఫామ్ పట్టా, మత్స్యకారుల సొసైటీ భూములు, గ్రామాల్లో మంచినీటి చెరువులు, పశువుల చెరువులు, నివేశన స్థలాలు, స్మశాన వాటికలు, ఆటస్థలాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, ఇతర సామాజిక అవసరాలకు సంబంధించిన భూములను పక్షుల అభయారణ్యం నుంచి తొలగించాలని ఎంపీ తన నివేదికలో కోరారు. కొల్లేరు ప్రాంత వాసులు, రైతుల మనోభావాలను గౌరవిస్తూ వారికి తగిన న్యాయం చేయాలని తన నివేదిక ద్వారా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందాలి

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలంలోని అంకన్నగూడెం గ్రామంలో బుధవారం "ధర్తీ ఆబా జనభాగిదారి అభియాన్" మరియు "పీఎం-జన్మన్" ప్రచార కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్ గారు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి (పి ఓఐటీడా ) హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గిరిజనులు మరియు పీవీటీజీ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చేపట్టినట్టు తెలిపారు. గ్రామస్థులు పాల్గొని వివిధ ప్రభుత్వ సేవలు పొందారు. శిబిరంలో ఆధార్ నమోదు, ఆరోగ్య కార్డులు, బ్యాంకు ఖాతాలు, పింఛన్లు, టీబీ మరియు సికిల్ సెల్ స్క్రీనింగ్, పోషకాహార కిట్లు వంటి పథకాలు అందించబడ్డాయి.

## మంత్రి నాదెండ్ల మనోహర్ కి ఘన స్వాగతం పలికిన రెడ్డి అప్పల నాయుడు ..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలంలో ఉన్న ఆయిల్ పామ్ రీసెర్చ్ సెంటర్ నందు ప్రొఫెసర్లతో సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు, ఏలూరు జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ కి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు)తో కలిసి ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ఘన స్వాగతం పలికారు.. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మి, జనసేన నాయకులు నారా శేషు, కొఠారు ఆదిశేషు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పట్ల దశలవారీగా మోక్షం కల్పిస్తున్నాం : ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఖచ్చితత్వమైన భవిష్యత్ ప్రణాళికతో దశలవారీగా ప్రజా సమస్యలకు మోక్షం కల్పిస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను తెలుసుకోవడం, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించడం, పరిష్కారమార్గాలు చూపడం ఇదే ఆదర్శవంతమైన పాలనా విధానం ఎమ్మెల్యే బడేటి చంటి సారథ్యంలో ఏడాదికాలంగా కొనసాగుతూనే ఉంది. ఇదేక్రమంలో బుధవారం సైతం ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి,,, వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యలను తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఇదేసమయంలో పలువురు చిన్నారులకు నోటుపుస్తకాలను అందించారు. అలాగే ఒక దివ్యాంగునికి ట్రైసైకిల్ను పంపిణీ చేసి, భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సుస్థిరపాలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దీంతో దశలవారీగా అనేక ప్రజా సమస్యలకు సైతం మోక్షం లభించిందన్నారు. అలాగే రానున్న కాలంలో పూర్తిస్థాయిలో సమస్యలన్నింటికీ పరిష్కారాలు చూపనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎకో సెన్సిటివ్ జోన్ పేరు చెప్పి ఆదివాసుల భూములు లాక్కోవాలని చూస్తే ఊరుకోము

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




అటవీ అధికారులు ఎకో సెన్సిటివ్ జోన్ పేరు చెప్పి ఆదివాసుల భూములు లాక్కోవాలని చూస్తే ఊరుకోమనీ, ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్ హెచ్చరించారు. బుధవారం చిన్న మట్టపల్లి పంచాయతీ పరిధిలోనీ వెంకంపాలెం, చిన్నమటపల్లి, కన్నాయిగూడెం, గుండుగూడెం 4 గ్రామాలకు అటవిఅధికారులు గ్రామసభ లను స్థానిక సర్పంచ్ పిట్ట రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామాలకు సంబంధించిన 3000 ఎకరాల భూములు ఫారెస్ట్ అధికారులు పాపికొండల నేషనల్ పార్క్ పేరుతో ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలోకి 10 కిలోమీటర్ల పరిధిలో ఉన్నటువంటి భూములు కావాలని ఫారెస్ట్ అధికారులు కోరారు. ఈ గ్రామ సభకు స్థానిక ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్ పాల్గొనీ గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక ప్రజలకి మద్దతుగా పోడు సాగు చేస్తున్నటువంటి భూములు జోలికి వస్తే ఊరుకోమనీ ఫారెస్ట్ అధికారులను హెచ్చరించారు. అలాగే ఎకో సెన్సిటివ్ జోన్ పేరు చెప్పి ఆదివాసులు భూములు లాక్కోవాలని చూస్తే ఆదివాసులని ఐక్యం చేసి తిరుగుబాటు చేస్తామని, అలాగే ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి చేస్తామని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు ఆదివాసీల భూములు ఒక ప్రక్క పోలవరం ప్రాజెక్టు వల్ల మునిగిపోతూ ఉంటే పోడు సాగు భూములే దిక్కు అయిన తరుణంలో ఫారెస్ట్ అధికారులు ఎకో సెన్సిటివ్ జోన్ పేరు చెప్పి ఆదివాసులు భూములు లాక్కోవాలని చూడడం న్యాయం కాదనేసి వారు తెలిపారు. ఈ గ్రామ సభలో పాల్గొన్న ఆదివాసి ప్రజలంతా కూడా ఏకాగ్రీవంగా వ్యతిరేకిస్తూ తీర్మానం చేయడం జరిగింది. ఈ గ్రామ సభకి మండలానికి సంబంధించి నటువంటి ఫారెస్ట్ అధికారులు చిన్నమటపల్లి సచివాలయం సిబ్బంది స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటుపల్లి బౌద్ధరామంలో యోగాంధ్ర..యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

**శోభాయమానంగా సాగిన యోగాసనం..**
**కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల జిల్లా అధికారులు**

ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట






యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గుంటుపల్లి బౌద్ధరామం యోగాసనాలతో సందడి నెలకొంది. బుధవారం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కామవరపుకోట మండలం జీలకర్రగూడెం గుంటుపల్లి బౌద్ధరామంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ, ఐటిడిఏ పివో రాముల నాయక్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, సెట్ వెల్ సిఇఓ ప్రభాకర్, పర్యాటకశాఖ జిల్లామేనేజరు పట్టాభి, తహశీల్దారు ఎలీజ, యంపిడివో కె. సరళకుమారి, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 1,037 మంది పాల్గొని ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు ఘంటా మురళీరామకృష్ణ మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా యోగాకేవలం భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రజలజీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపడం మన అందరికి గర్వ కారణమన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోది, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొంటు న్నారని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఐటిడిఏ పివో రాముల నాయక్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో బాగంగా జిల్లాలోని నాలుగు ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో యోగాభ్యాసన కార్యక్రమాలు నిర్వహించు కోవడం జరిగిందన్నారు. డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి నేతృత్వంలో గత నెల 21వతేదీ నుండి యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున నిర్వహిం చుకుంటున్నామన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగాదినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 21న భారీస్థాయిలో యోగాసనాల కార్యక్రమం నిర్వహించడానికి గ్రామ, వార్డు, సచివాలయాల పరిధిలో గుర్తించిన 5,053 వేదికల్లో ఆరోజు యోగాభ్యాసన కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు జిల్లాలో ఇంతవరకు 8,60,072 మంది రిజిస్ట్రేషన్ చేయించుకోవడం అభినందనీయమన్నారు.

## తల్లికి వందనం జమ కానీ వారు దిగులు చెందొద్దు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటాం

**తల్లికి వందనం తో కుటుంబాల్లో ఆనందం ,**
**ప్రజల నుండి వినతులు స్వీకరించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.**

ప్రజాభూమి, జీలుగుమిల్లి



తల్లికి వందనం పథకం తో ప్రతి కుటుంబం లో పండగ వాతావరణం నెలకొందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు,బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పలు సమస్యలపై ప్రజల వద్ద నుండి ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడారు.తల్లి కి వందనం కి సంబంధించి తమ ఖాతాలో నగదు జమ అవ్వలేదనే ఫిర్యాదు అందుకున్న ఎమ్మెల్యే ఆ విష్యం లో దిగులు చెందొద్దన్నారు. సాంకేతిక లోపాలు అలాగే విద్యుత్ కి సంబందించిన కారణాలతో తల్లి కి వందనం వర్తించకపోతే వాటికి సంబంధిత ఆధారాలను సంబంధిత అధికారులకు సమర్పిస్తే పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు.కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నా వారికి తల్లి కి వందనం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.ప్రతి పక్షాలు అవి చూసి వార్వలేక ప్రజలను త్రప్పు ద్రోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు.నియోజకవర్గం లో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.

## ఆదివాసీల రిలేనిరాహారదీక్షలకు తాత్కాలిక విరమణ

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా గత 35 రోజులుగా చేస్తున్న ఆదివాసీల రిలే నిరాహారదీక్షలను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ఏలూరు జిల్లా ఆదివాసి జెఎసి ప్రధాన కార్యదర్శి సోదెం ముక్కయ్య వెల్లడించారు. దీక్షల తాత్కాలిక విరమణ సందర్భంగా బుధవారం ముక్కయ్య విలేకరులతో మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందుకు మే 14 వ తారీకు నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఐటిడిఏల వద్ద గత 35 రాజులుగా కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ప్రకటించారు. రిలే నిరాహార దీక్షలు తాత్కాలిఅకంగా విరమిస్తున్నప్పటికి, షెడ్యూల్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం, ఏజెన్సీ ప్రాంతానికి ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ కోసం వివిధ రూపాలలో ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. గత 35 రోజులుగా ఐటిడిఎల వద్ద రిలే నిరాహారదీక్షలను నడిపిన వివిధ ప్రజా సంఘాలకు, గ్రామాల నుండి తరలివచ్చిన ఆదివాసీ పెద్దలు, మహిళలు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు, ఆదివాసి జేఏసీ నాయకులకు, ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, శాంతి భద్రతలను పర్యవేక్షించిన పోలీసు లకు ఆదివాసి జెఎసి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చయ్యపాలెం సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా కృష్ణంరాజు, ఆదివాసి సంక్షేమ పరిషత్ బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు రవ్వ బసవరాజు, పోడియం కొవ్వాడయ్య, గుజ్జు రమేష్ బాబు, కారం వెంకటేశ్వరరావు, పూసం గంగాదేవి, పూసం శ్రీను, మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంచలనం గా మారిన ప్రజాభూమి వార్తకు ఎఫెక్ట్

**జిల్లాలలో ప్రైవేటు పాఠశాలలపై విస్తృతమైన తనిఖీలు**
**కాకినాడ ఆర్జేడి ఆధ్వర్యంలో గాలింపులు**
**మండల విద్యాశాఖ అధికారులు అప్రమత్తం చేసిన అధికారులు**

ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట





లక్ష్మణ్ ఎస్

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులతోపాటు, పాఠశాలలు గుర్తింపు లేకుండా నిర్వహణ చేస్తున్న దానిపై అధికారులు దృష్టి పెట్టారు. కామవరపుకోట మండలంలోని కె ఆర్ ఆర్ బ్రైట్ మైండ్స్ పాఠశాల ప్రభుత్వ గుర్తింపు లేకుండా నిర్వహణ చేస్తున్నదనీ గుర్తించి నోటీసులు అందించినట్లు విద్యాశాఖ అధికారి డి సుబ్బారావు చెప్పారు. కామవరపుకోట మండలంలోని తడికలపూడి గ్రామంలో కె ఆర్ ఆర్ బ్రేక్ మైండ్ స్కూల్ నడపడానికి అనుమతులు ఉన్నాయని? స్కూల్ అనుమతులు లేకుండా ఎందుకు నిర్వహిస్తున్నారు అంటూ రెండు రోజుల్లో వివరణ ఇవ్వాల్సిందిగా నోటీసు జారీ చేశామని చెప్పారు. ప్రిన్సిపల్ అద్దంకి సత్యనారాయణ మూర్తికి నోటీస్ అందించినట్లు చెప్పారు. ఇటీవల తనిఖీలలో చాలా సంబంధించి ఏ విధమైన అనుమతులు లేకపోవడంతో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఎన్ రవీంద్ర భారతి ఆదేశానుసారం నోటీసులు జారీ చేశామని చెప్పారు. కామవరపుకోట పంచాయతీలోని మరొక పాఠశాలలకు కూడా గుర్తింపు లేకపోవడంతో ఆర్జెడి కాకినాడ వారి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. ఇప్పటికే ఈ పాఠశాల పైన అనేక ఆరోపణల నేపథ్యంలో కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఎంఈఓపై చర్య తీసుకోవాలి (ఎంపీపీ కారం లక్ష్మి)

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలో పనిచేస్తున్న ఎంఈవో తను ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడంలో అలసత్వం వహిస్తున్నారని, మండల పరిషత్ అధ్యక్షురాలు కారం లక్ష్మి ఆరోపించారు. మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు అభిప్రాయం మేరకు గ్రామాలలో ఇంకా కొన్ని చోట్ల జూన్ 12 తారీఖు నుంచి స్కూల్స్ రి ఓపెన్ అయినా సరే ఇంకా బడి తలుపులు తీయలేదు అని, నా దృష్టికి వచ్చినవి అని ఎంఈఓ కి తెలియపరచుదామని తనకు ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు. వారాలు గడుస్తున్న ఎంఈఓ సమాధానమే చెప్పలేదు అని, మేము స్థానిక నాయకులతో ఎంపీపీ కాంపౌండ్ లో ఉన్న ఎంఈఓ ఆఫీస్ కి వెళ్లి అయినా మండలంలోని స్కూల్స్ పరిస్థితిపై మాట్లాడదామని వెళితే ఎంఈఓ ఆఫీసుకు రాక కొన్ని వారాలే అవుతున్నదని అక్కడ పరిస్థితిని బట్టి తెలుస్తుందనీ అన్నారు. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా విద్యా వ్యవస్థను మెరుగు పరుస్తున్నాం అని ఒక ప్రక్క చెపుతుంటే మండల స్థాయి ఎడ్యుకేషన్ ఆఫీసర్, ఇలా తన ఆఫీసుకే కొన్ని వారాల తరబడి రాకుండా డుమ్మా కొట్టడం చాలా విడ్డూరంగా ఉందని ఆమె ఆరోపించారు. ఎప్పుడు ఫోన్ చేసినా నేను ఎటపాక మండలంలో ఉన్న, లేకపోతే చింతూరు మండలంలో ఉన్న అని కుంటి శాకులు చెబుతూ తన ఉద్యోగ బాధ్యతను సక్రమంగా నిర్వహించట్లేదు, కావున విఆర్ పురం మండలానికి ప్రత్యేకమైన ఎంఈఓ ని నియమించి ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి గిరిజన బిడ్డలకు విద్యాబుద్ధులు నేర్పించుటకు ప్రభుత్వం సహకరించాలని, జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్ ని మరియు కలెక్టర్ని కోరడం జరుగుతున్నది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు ఎంపిటిసి పూనెం ప్రదీప్ కుమార్, మండల కమిటీ సభ్యులు కారం సుందరయ్య, పోడియం శ్రీరామ్ మూర్తి, పిసా సెక్రెటరీ వేటగాని సూరి, పెస ఉపాధ్యక్షులు సారా పాండురాజు, ఖాదర్ బాబుపాల్గొన్నారు.

## పేదల జీవితాలలో వెలుగులు నింపిన సిపిఎం పోరాటాలు

ప్రజాభూమి, బుట్టాయగూడెం



వందేళ్ళ సీపీఐ పోరాటాల ఫలితంగా ఎన్నో పేద జీవితాలలో వెలుగులు నిండుకున్నాయని సీపీఐ మండల కార్యదర్శి చోడెం దుర్గ అన్నారు. జూలై 5,6,7 తేదీల్లో చింతలపూడిలో జరిగే సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు ప్రచార బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లుగా అలుపెరగని పోరాటాలు చేస్తుందన్నారు. జులై నెలలో చింతలపూడిలో నిర్వహించే సీపీఐ జిల్లా మహాసభల్లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెల్లం మునేశ్వరరావు, మడకం గంగరాజు, కె సూర్యచంద్రం, గంగరాజు, బి ముత్యాలమ్మ, సంసోను, కె రామలక్ష్మి, రమణ సాయి, చోడెం వెంకటేశ్వరరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



### కత్తిపూడి లో తల్లికి వందనం లబ్ధిదారుల ఆధ్వర్యంలో

## ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రుల చిత్రపటాలకు పాదాభిషేకం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



ప్రజా భూమి శంఖవరం

శంఖవరం మండలం, కత్తిపూడి గ్రామంలో "తల్లికి వందనం" లబ్ధిదారులైన మహిళలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా మాట్లాడుతూ తల్లికి వందనం గ్రాండ్ సక్సెస్ అయిన సందర్భంగా నియోజవర్గ వ్యాప్తంగా మహిళలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి వివిధ రూపాల్లో కృతజ్ఞతలు తెలుపుతున్నారు అన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ ఏ ప్రభుత్వం చేయని విధంగా తల్లికి వందనం అమలు చేసిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పి గన్నవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు జగ్గిరెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం పి గన్నవరం గ్రామంలో గన్నవరపు శ్రీనివాసరావు నూతనంగా నిర్మించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటరీ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి , పి ఏ సి సభ్యులు , ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేల్ రామచంద్రపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్ , పీకే రావు , కొత్తపేట మండల జడ్పిటిసి గూడపాటి రమాదేవి ఇతర జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడే సర్వసభ్య సమావేశం

### అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలి. హాజరు కాని వారిపై చట్టపరమైన చర్యలు! ఎంపీడీవో శ్రీహరి.

ప్రజాభూమి ,వేలేరుపాడు

మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం (19 తేదీ గురువారం )నేడే మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించబడునని ఈ సమావేశానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని ఎంపీడీవో శ్రీహరి ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం వివిధ శాఖలలో ప్రభుత్వపరంగా ఏ విధమైన ప్రజా ఉపయోగమైన పనులు నిర్వహిస్తున్నారు. నిర్వహించాల్సినవి ఏమి ఉన్నాయి .అనే విషయాలపై చర్చ జరుగుతుందని. కావున అన్ని శాఖల అధికారులు వారి దగ్గర గల సంబంధిత అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికలు తీసుకొని రావాలని ఈ సందర్భంగా శ్రీహరి కోరారు. ఈ సమావేశానికి ప్రతి శాఖ అధికారులు హాజరుకావాలన్నది అధికారులు ఆదేశిమని, హాజరు కాని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు.

## వెంకటాయపాలెంలో సర్పంచ్ సతీష్ కుమారిచే సామూహిక అక్షరాభ్యాసం



ప్రజాభూమి,రామచంద్రపురం.

వెంకటాయపాలెం గ్రామంలో రామచంద్రపురం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ సి.డి.పి.ఓఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి అధ్యక్షతన గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే , సామూహిక అక్షరాభ్యాసం , అంగన్వాడి పిలుస్తుంది అనే కార్యక్రమాలు నిర్వహించారు ఈ మేరకు బుధవారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చిన ఇండక్షన్ స్టవ్స్ ఓపెన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సతీష్ కుమారి చిన్నారులను తన ఒడిలో కూర్చోబెట్టుకుని వారిచే అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఆమె చిన్నారులు భవిష్యత్తులో మంచి ఉన్నతమైన విద్యను అభ్యసించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జి. ఎం. ఎస్ .కె .తులసి అంగన్వాడీ టీచర్స్ ,ఆయాలు గ్రామ పెద్దలు పిల్లల తల్లిదండ్రులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ వల్లికిశుభాకాంక్షలు వెల్లువ

### శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించిన టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ వల్లికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. అనంతరం జిల్లా యుటిఎఫ్ నాయకులు తోలేటి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వల్లికి శుభాకాంక్షలు తెలియజేసిన ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు, జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల రామాంజనేయులు, గండేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు కుంచే రామకృష్ణ, నియోజకవర్గ తెలుగు యువత వై నాయకులు రాయి సాయి, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్, గద్దె మారుతి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేటపట్టణంలోని నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా జగ్గంపేట నియోజకవర్గం లోని నాలుగు మండలాల సంబంధించిన 32 మందికి 27,58,889 సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా, స్థానిక ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ సిఫార్సుతో వీరందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూరైంది. నవీన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే నియోజకవర్గం అనేకమందికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు మంజూరు అయ్యాయని అన్నారు. ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, ఉంగరాల రాము, పాండ్రంగి రాంబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, నీలం శ్రీను, కంచుమర్తి రాఘవ, కురుకూరి వీర వెంకట చౌదరి, యిడుదల అర్జున్ రావు, కందుల జమ్మి, కందుల శివ గోవిందు, చిట్యాల బాబ్జి, పీలా మహేష్, తేలగ రెడ్డి భద్రరావు, చింతపల్లి భద్ర రావు, దొమ్మ శ్రీను, బాదంపూడి ప్రకాష్ రావు, కాకిలేటి రాయుడు, కంద సత్యానంద, పల్లపు సుబ్బారావు, కోట సూరిబాబు, కందుల భద్రరావు, కట్టు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## అనపర్తి లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సత్తి కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి అనపర్తి




తూర్పుగోదావరి జిల్లా అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ సంబంధించి అనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్ సత్తి కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య సంరక్షణ రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంలో భాగంగా ఇంటి ఇంటికి కాంగ్రెస్ పార్టీ నినాదంతో అనపర్తి దేవిచౌక్ సెంటర్ నుండి ర్యాలీగా బయలుదేరి ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కరపత్రాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి కే విశ్వేశ్వరరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రలోని బిజెపి పార్టీ భారత దేశాన్ని భ్రష్టు పట్టించే విధంగా పరిపాలన చేస్తుందని, భారతదేశ రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తోందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు మీద ఉందని, భారత దేశంలో ఉన్న అన్ని మతాల వారికి, అన్ని కులాల వారికి సమానమైన గుర్తింపును, గౌరవాన్ని కలిగించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అందరూ కాంగ్రెస్ పార్టీని బలపరిచి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని ప్రజలను కోరారు.

అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సత్తి కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించితే మాజీ ఎమ్మెల్యే దివంగత నేత తేతలి రామారెడ్డి గారి నాటి స్వర్ణయగం అనపర్తి నియోజకవర్గానికి వస్తుందని ఈ సందర్భంగా అనపర్తి ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు జేటి రామారావు, బీసీ నాయకులు శ్రీనివాస్, రాజమండ్రి రూరల్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వీరభద్రరావు, బిక్కవోలు మండల ప్రెసిడెంట్ కర్రి వెంకట సత్యనారాయణ రెడ్డి, బిక్కవోలు మండల వైస్ ప్రెసిడెంట్ తేతలి స్వరూప రెడ్డి, పెదపూడి మండల ప్రెసిడెంట్ పడాల సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీఓను కలిసిన రేఖపల్లి గ్రామస్తులు



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

చింతూరు ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ ను మండల కేంద్రం రేఖపల్లి గ్రామస్తులు కలిసి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని బుధవారం అందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పిసా అధ్యక్ష, కార్యదర్శి లు మాట్లాడుతూ రేఖపల్లి గ్రామం ని ప్రయారీటి హ్యాబిటషన్ లో చేర్చి పోలవరం నస్థాపరిహారం ఇవ్వాలని, అలాగే రేఖపల్లి ముంపులో ఉంది కాబట్టి ప్రభుత్వ రాయతీలు అనగా వరి విత్తనాలు, అన్నదాత సుఖీభవ, లాంటివి ఇవ్వాము అని అధికారులు చెబుతూ ఉన్నారు, ముంపును పక్కన బెట్టి పోలవరం ప్రాజెక్టు కట్టి బ్యాక్ వాటర్ వచ్చే వరకు ఈ ప్రాంతం లో ఉంటున్న మాకు మౌలిక వసతులు, అలాగే వరి, విత్తనాలు, అన్నదాత సుఖీభవ మొదలుగు అన్ని ప్రభుత్వం అందించే రాయతీలు ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన పీఓ పై అధికారులతో మాట్లాడి మీకు రావలిసిన రాయతీలు వచ్చేలా చేస్తామని, త్వరలోనే రేఖపల్లి గ్రామాన్ని కూడా పోలవరం సర్వే చేసి ఆర్ అండ్ ఆర్ నష్టం పరిహారం వచ్చేలా చేస్తానని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు మాదిరెడ్డి సత్తిబాబు, చిక్కాల బాలు, పిసా అధ్యక్ష కార్యదర్శులు సార పాండు రాజు, వెటకాని సూరిబాబు, రేఖపల్లి మాజీ సర్పంచ్ బేతి నాగేశ్వరావు, వార్డు సభ్యులు బేతి తిరుపతయ్య, శిరపు తాత బాబు, కొట్టి ముత్యాల రావు, వెటకాని రాముడు, కొట్టి కన్నంరాజులు, వీర్ల శ్రీనివాసరావు, శిరపు వెంకన్న, గంగుల నాగేశ్వరావు, ముత్యాల జైయరాజు, బాగుల రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మండలంలో రేషన్ బియ్యం మాఫియా పై రెవెన్యూ అధికారులు ఉక్కు పాదం.

### మండల సివిల్ సప్లై ఆఫీసర్ కె రవికుమార్ హెచ్చరిక



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలంలో రేషన్ బియ్యం మాఫియా పై రెవెన్యూఅధికారులు ఉక్కుపాదం మోపుతామని మండల సివిల్ సప్లై ఆఫీసర్ కె రవికుమార్ బుధవారం హెచ్చరించారు . మండలంలో ఉన్న రేషన్ డిపోలలో బియ్యం అమ్మకాలలో తూకాలలో అవకతవలపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామనిబి మండల సివిల్ సప్లైస్ ఆఫీసర్ కె రవికుమార్ తెలిపారు ఏలేశ్వరం మండలంలో 44 రేషన్ షాపు ఉన్నాయని వాటిలో ఎక్కడైనాఅవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మండల సివిల్ సప్లయిస్ ఆఫీసర్ ఈ సందర్భంగా తెలిపారుఇప్పటికే పేపర్ల లో,మీడియాలో రేషన్ మాఫియా పై పలు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మండల సివిల్ సప్లైస్ ఆఫీసర్ కె రవి కుమార్ ఈ హెచ్చరికలు జారీ చేశారు. రేషన్ డిపోలలో ఉన్న బియ్యం వినియోగదారుల దగ్గర ఉన్న బియ్యాన్ని కొనుగోలు చేసిన అమ్మిన మండల రెవెన్యూ అధికారులతో పాటు మండల సివిల్ సప్లై అధికారులు కూడా ఇటువంటి చర్యలు ఎవరైనా చేపడితే కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇప్పించండి



ప్రజా భూమి జగ్గంపేట

నియోజకవర్గంలోని జగ్గంపేట మండలంలో జగ్గంపేట గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇల్లు పట్టాలు ఇప్పించాలని జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక డిప్యూటీ తహాశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ జగనన్న కాలనీలో నివాసస్థలాల పట్టాలు మంజూరులో అనూరాలకు కేటాయించిన పట్టాలను రద్దుచేసి , అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గం లో కొండపోడు భూములకు బి ఫారం పట్టాలను అనారులకు కేటాయించిన వ్యవహారంపై పరిశీలన చేయించి వారికి రద్దు చేయించి నిజమైన అర్హులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 17న ఒక పత్రికలో వెలువడిన జగంపేట మండలంలో 940 పట్టాలు అనర్హులకు మంజూరు చేయడం జరిగిందని , జగ్గంపేట లో గత 5 సంవత్సర కాలం లో మంజూరు చేసిన నివాస స్థలాల పట్టాలు (జగనన్న కాలనీ) , వేల ఎకరాల కొండపోడు భూములు డి. ఫారం పట్టాలు మంజూరు లో కోట్ల రూపాయలు చేతులు మారాయన్నారు. వీటిపై పూర్తి పరిశీలన చేసి అక్రమాలకు కారకులైన అధికారులు , ప్రజా ప్రతినిధులు పై కేసులు నమోదు చేసి ప్రజా ధనాన్ని రికవరీ చేసి , చట్టాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో పిసిసి సభ్యులు శ్రీ వత్సవాయ సత్యనారాయణ రాజు, నక్కా సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ప్రసాద్ అన్న,కామ్రేడ్ వసంత అక్క ల స్థూపం ఆవిష్కరణ

ప్రజా భూమి జగ్గంపేట





కామ్రేడ్ ప్రసాద్ అన్న,కామ్రేడ్ వసంత అక్క ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు ఆనంద్ పిలుపునిచ్చారు .కామ్రేడ్ ప్రసాద్ అన్న, కామ్రేడ్ వసంత అక్క అమరులై నేటికీ 20 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా కాకినాడ జిల్లా జగ్గంపేట-రామవరం గ్రామాల మధ్యలో ఉన్న రైతు కూలీ సంఘం భూములలో స్థూపం ఏర్పాటు చేశారు.బుధవారం ఈ స్థూపం ఆవిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. కామ్రేడ్ ఆనంద్ స్థూపాన్ని ఆవిష్కరించి, కామ్రేడ్ ప్రసాద్ అన్న వసంత అక్క చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొంతసేపు మౌనం పాటించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు ఆనంద్ మాట్లాడుతూ కామ్రేడ్ ప్రసాద్ అన్న వసంతక్కల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమం అనేకమంది కార్యకర్తలు, అభిమానులు, వేల సంఖ్యలో ప్రజల సమక్షంలో స్థూపం ఆవిష్కరించడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా అమరులు ప్రసాద్ అన్న,వసంత అక్క పోరాటాలను గుర్తు చేశారు.వారితో ఉన్న అనుబంధాలను వివరించారు. కామ్రేడ్ ప్రసాద్ అన్న వసంత అక్క లక్ష్యసాధనలో అమరులయ్యాం న్నారు.ప్రసాద్ అన్న వసంతక్కలు మరణించి చరిత్రలో నిలిచిపోయార న్నారు. ప్రసాదన్న మరణించిన ఆశయాలు మరణించవని, జనంలో నిలిచిపోయార న్నారు.ఒక లక్ష్యం కోసం పనిచేసి విప్లవధ్యమే జీవితం అనుకున్న భార్యాభర్తలు ఇద్దరు ఎప్పటికీ కూడా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారన్నారు.ఆయన నిర్మించిన ఉద్యమాల్ని కాపాడే బాధ్యత తీసుకున్న ప్రతి ఒక్కరు ఆ ఉద్యమం కోసం అంకితభావంతో పనిచేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్ బోలే ప్రభాకర్ రావు అన్న, కామ్రేడ్ .జె .కృష్ణ,కామ్రేడ్. సిల్లీ రాంబాబు,కామ్రేడ్.వెలుగుల జయక్క,నైనపు చంద్రమ్మక్క, సరిసే, సత్యనారాయణ, కుప్ప బూసయ్య అన్న,బద్దే వెంకట్రావు అన్న,సరగడ రమణ అన్న,సిపిఐ (ఎం.ఎల్) జిల్లా కమిటీ,పిఓడబ్ల్యూ స్త్రీ విముక్తి, పిడిఎస్యు,ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పిఠాపురం పట్టణ మెప్మ సిబ్బందికి ట్యాబులు మరియు బయోమెట్రిక్ మిషిన్స్ పంపిణీ



పజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పిఠాపురం పట్టణ మెప్మ సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న ట్యాబులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ ఎన్.కనకారావు ఆధ్వర్యంలో పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు విచ్చేసి ట్యాబులు మరియు బయోమెట్రిక్ మిషిన్స్ అందజేస్త్రారు.ఈ సందర్భంగా మర్రెడ్డి శ్రీనివాస్రావు మాట్లాడుతూ పిఠాపురం పట్టణ మెప్మా డిపార్ట్మెంట్ వారికి ఆర్.పిలకు 39 ట్యాబులు,డిజీ లక్ష్మిలకు 38 బయోమెట్రిక్ మిషన్స్ అందివ్వడం జరిగిందని అన్నారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎన్.కనకారావు మాట్లాడుతూ మెప్మా డిపార్ట్మెంట్ సారధ్యంలో పేదరిక నిర్మూలన కోసం మెప్మా వారికి ఈ ట్యాబులను వినియోగించి మరింత పేదవారికి పథకాలు చేరే విధంగా ఇది ఉపయోగపడుతుందని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ ద్వారా పనులను మరింత సులభతరం చేసే విధంగా ఈ ట్యాబులు మరియు బయోమెట్రిక్ మెషిన్స్ బాగా ఉపయోగపడతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఈస్ట్రన్ గోదావరి డెల్టా చైర్మన్ మొరాలశెట్టి సునీల్,చెల్లుబోయిన సతీష్,చల్లా లక్ష్మి, సిఎంఎం కె.వెంకట లక్ష్మి, సిఓఎస్ ఎండి ఉమేష్ సల్మా,ఎడియం.శైలజ, ఆర్పిలు, ఎఎల్ఆర్పిలు,డిజీ లక్ష్మిలు వీర మహిళలు జనసేన జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

## ఎంఈఓ లు నాగరాజు, కుళ్లాయప్ప.

ప్రజాభూమి, లేపాక్షి



మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈఓ లు నాగరాజు,కుల్లాయప్పలు సూచించారు. బుధవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ లు నాగరాజు, కుళ్లాయప్ప లు మాట్లాడుతూ, యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరికి యోగా పరిచయం చేయాలన్నారు. తల్లికి వందనం పథకంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా 100% విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలకు రుచికరంగా, ఆరోగ్యకరంగా భోజనాలను వండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఆదేశించారు. మండలంలో కొత్తగా మైదుగోళం, తిలక్ నగర్ లోని ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా 13 మోడల్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు విధులు నిర్వహించడంలో అలసత్వం ప్రదర్శించ రాదని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వైకాపా నాయకుడికి పరామర్శ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది, ఇంటికి చేరుకున్న వైఎస్ఆర్సీపి శ్రీ సత్యసాయి జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు మార్కెట్ చాంద్ భాషాను బుధవారం ఆయన నివాసంలో వైకాపా నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వైకాపా నేత గుడ్డంపల్లి వేణురెడ్డి ఆరోగ్య స్థితిగతులను చాంద్ భాషా తో అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ ఎ శివ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆసీఫుల్లా, యువ నాయకులు సల్మాన్, నాహీద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో ధర్మపురం దుర్గాబాయ్ దేశ్ ముఖ్ మున్సిపల్ స్కూల్, పి.కె.ఎస్.ఆర్ ఓరియంటల్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు యూనిఫారమ్, పుస్తకాలు, బెల్ట్, బూట్లు తదితర విద్యాసామాగ్రి బుధవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణను కూడా అలవర్చుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. క్రమశిక్షణ విద్యార్థి జీవితంలో విజయానికి పునాది వంటిదని, ఇది మంచి అలవాట్లను పెంపొందించుకోవడానికి, సమ యాన్ని నిర్వహించడానికి, లక్ష్యాలను చేరుకోవడానికి సహాయపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆయూబ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్నోబులం, సూర్య నారాయణ, ఎంఈఓ లు గంగప్ప, ప్రసన్న లక్ష్మీ, విద్యా కమిటీ చైర్మెన్లు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 21 నుంచి పాలీసెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పాలీసెట్ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పాలిటెక్నిక్ లో ప్రవేశాలకు ప్రభుత్వం షెడ్యూల్ ను విడుదల చేసిందని స్థానిక మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరినాథ బాబు తెలిపారు. స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సెంటర్ ద్వారా ఈ నెల 21 నుంచి 28 వ తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలన, కౌన్సెలింగ్ ప్రక్రియ చేపట్టనున్నట్టు తెలిపారు. కౌన్సెలింగ్ కు హాజరయ్యే విద్యార్థులు ఈ నెల 20 నుంచి 27 వ తేదీ లోపు ప్రాసెసింగ్ ఫీజు ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు రూ. 250/-, ఓసి/బిసి అభ్యర్థులు రూ. 700/- ఆన్ లైన్ లో https://polycet.ap.gov.in ద్వారా చెల్లించాల్సి ఉంటుందన్నారు. కౌన్సిలింగ్ కు హాజరయ్యే అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు రసీదు, పాలీసెట్ హాల్ టికెట్, ర్యాంక్ కార్డ్ , పదవ తరగతి మార్క్స్ మెమో, 4 నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్స్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ ఒరిజినల్స్ తో పాటు రెండు సెట్ల నఖలు తీసుకురావాలన్నారు. ఈ నెల 25 నుంచి 28 తేదీ వరకు ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. జూలై 03 వ తేదీన సీట్లు కేటాయింపు ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు స్థానిక మహిళా పాలిటెక్నిక్ కళాశాల ను సంప్రదించాలని సూచించారు.

# మాజీ కౌన్సిలర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని శ్రీకంఠపురానికి చెందిన మాజీ కౌన్సిలర్ గంగప్ప కుటుంబానికి బుధవారం పార్టీ నాయకులు ఆర్థిక సహాయం అందించారు. గంగప్ప సతీమణి గంగమ్మ ఇటీవల మృతి చెందారు. దీంతో ఆ కుటుంబం ఆర్థిక సమస్యలతో ఇబ్బందులకు గురవుతుందన్న విషయం తెలిసిన వెంటనే టిడిపి కార్యాలయం రూ. 10 వేలు, కౌన్సిలర్ గిరి రూ.10 వేలు, టిడిపి నేతలు వెంకటేష్, మహేష్ లు రూ.5 వేల చొప్పున బాధిత కుటుంబ సభ్యులకు రూ.30 వేలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు టైలర్ గంగాధర్, ఆటో మూర్తి, బి. ఎన్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# యోగా అలవాటు చేసుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థులు నిత్యజీవితంలో యోగాను ఓ అలవాటుగా చేసుకోవాలని వక్తలు పేర్కొన్నారు. ప్రతిరోజూ విద్యార్థులు యోగా అభ్యసనం చేస్తే చురుకుదనంగా, ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. పట్టణంలోని ఉషోదయ ,బాలాజీ విద్యాలయ ఉన్నత పాఠశాలలో యోగా వారోత్సవాలలో భాగంగా బుధవారం విద్యార్థులచే యోగాసనాలు కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ యోగాసనాలు అభ్యసనం చేయించి విద్యార్థులచే శిక్షణ నేర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, హెచ్ఎం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతిరోజు యోగా అభ్యసనం చేయడం వలన విద్యార్థులు విద్యలో చురుకుదనంతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. యోగాసనాలను ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో దైనందిక కార్యక్రమంగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో అరుణకుమారి, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికులకు ఏడు నెలల జీతాలు చెల్లించాలి-మున్సిపల్ కమిషనర్ కు విన్నవించిన ఏఐటియుసి నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



గొల్లపల్లి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు బకాయి ఉన్న ఏడు నెలల వేతనాలను వెంటనే మంజూరు చేయాలని బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, గొల్లపల్లి నుండి హిందూపురంకు తాగునీటి సరఫరా కోసం నాలుగు పంప్ హౌస్ లలో 25 మంది కార్మికుల పని చేస్తున్నారన్నారు. అయితే గొల్లపల్లి రిజర్వాయర్ తాగునీటి పథకం కార్మికులకు ఏడు నెలల వేతనాలు బకాయి ఉన్నట్లు వాపోయారు. వెంటనే సంబంధిత వేతనాలు చెల్లించాలని, ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఈ కార్మికులను ఆప్కాస్ విధానంలో తీసుకుని రెగ్యులర్ గా జీతాలు అందించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ డిఈ దస్తగిరిలకు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం ఆయా కార్మికులు తమ పిల్లల చదువు కోసం ఫీజులు కూడా కట్టలేని స్థితిలో ఉన్నారని, వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించాలని, ఈనెల 24వ తేదీ నుండి గొల్లపల్లి వాటర్ వర్కర్స్ నీళ్లు బంద్ చేసి సమ్మెలోకి పోతామని గత కమిషనర్ తెలియజేశామని, అయితే అధికారులు మార్పు చెందడంతో తాత్కాలికంగా సమ్మె వాయిదా వేయటం జరిగిందని తెలిపారు. పది రోజుల్లోపు జీతాలు కార్మికులకు చెల్లించకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, గొల్లపల్లి రిజర్వాయర్ వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమేష్, హరి, ఓబులేసు, మంజు, ఉమేష్, చంద్రశేఖర్, లోకేష్, లక్ష్మణ్, రాజశేఖర్ రెడ్డి, తబ్జుల్ బాషా, బాబు, పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యం

**రాయితీతో అందజేసిన వ్యవసాయ యంత్ర పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి ఎంపీ అంబిక**

**జిల్లాలో 1,070 మంది రైతులకు 50 శాతం రాయితీతో రూ.2.29 కోట్ల వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేత జెసి శివ్ నారాయణ్ శర్మ**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం



రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని, రాయితీతో అందజేసిన వ్యవసాయ యంత్ర పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ కింద వ్యవసాయ యంత్ర పరికరాలను రాయితీతో పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబిక మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే అనంతపురం జిల్లా రైతులపై ఉన్న అభిమానంతో హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. దాదాపు 3 వేల కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతోందన్నారు. గత ఐదేళ్లలో రైతులకు సంబంధించిన పనిముట్లు, డ్రిప్ ఇరిగేషన్, సౌకర్యాలను అందించలేదన్నారు. రైతులు సంతోషంగా ఉండాలనే ఆలోచనతో, వారి సంక్షేమమే లక్ష్యంగా రాయితీతో 1,070 మంది రైతులకు వ్యవసాయ యంత్ర పనిముట్లను అందిస్తున్నామన్నారు. తొలకరి జల్లులు పడగానే రైతన్నల బ్యాంక్ అకౌంట్లలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం కింద 20 వేల రూపాయలను వేస్తామని మాట ఇవ్వడం జరిగిందని, దానిని ఈ నెలాఖరులోగా అమలు చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 18 గంటల పాటు పనిచేస్తూ రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలని, భారతదేశంలో మొదటి స్థానంలో నిలపాలని పని చేస్తున్నారన్నారు. కరువుకాటకాలతో ఉన్న అనంతపురం జిల్లాని సస్యశ్యామలం చేసుకోవాలని, రైతులంతా ధైర్యంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రైతులను గుర్తించి సమిష్టిగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని వారి కష్టసుఖాలు పంచుకోవాలని, సమస్యలు ప్రభుత్వానికి తెలియజేస్తే సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. రాయితీతో అందజేస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ కింద రాయితీతో అందజేస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న, సన్నకారు రైతులకు వ్యక్తిగతంగా 50 శాతం రాయితీపై వివిధ వ్యవసాయ పనుల కోసం పనిముట్లను సరఫరా చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో 1,070 మంది రైతులకు 50 శాతం రాయితీతో రూ.2.29 కోట్ల రాయితీ నిధులు వినియోగించడం జరిగిందన్నారు. రైతుల సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రూ.2.29 కోట్ల మెగా చెక్కను రైతులకు ఎంపీ, జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా పరిషత్ సీఈవో శివశంకర్, ఆగ్రోస్ డిఎం ఓబుళపతి, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి

**-మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్ అందించడం అభినందనీయం**

**-మున్సిపల్ చైర్మన్, కమిషనర్ లు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విలువలతో కూడిన విద్య విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి పట్టణం పేరును నలుదిశలా చాటడంతో పాటు పాఠశాల కీర్తి ప్రతిష్టలు నలు దిశలా చాటాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప పిలుపునిచ్చారు. పాంచజన్య పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు, పాంచజన్య భారతి శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు అధ్యక్షతన బుధవారం పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచి, ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఆర్థిక ఇబ్బందులు ఉన్న 16 మంది విద్యార్థులకు రూ. 10వేల చొప్పున రూ.1.60 లక్షలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల నిర్వాహకులు కేవలం ధనార్జనే ధ్యేయంగా విద్యాలయాలను స్థాపించారని, అయితే ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవ కోసమే శ్రీనివాసులు విద్యాలయాన్ని స్థాపించి ఎంతో మందికి విద్యాదానం చేస్తున్నారని ప్రశంసించారు. ప్రతి సంవత్సరం పదవ తరగతిలో నుంచి ప్రతిభా కనబర్చిన విద్యార్థుల ఉన్నత చదువుల కోసం స్కాలర్ షిప్ ను అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్య నేర్చుకోవడంతో పాటు భావ వ్యక్తీకరణను అలవాటు చేసుకోవాలన్నారు. పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ, శ్రీ సత్యనారాయణ శెట్టి, తాయారమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ, లేట్ శ్రీమతి ఎం. భాగ్యలక్ష్మి సహకారంతో ప్రతి సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన వారికి ఇంటర్మీడియట్ చదవుల కోసం ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. తమ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసి, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధిస్తే రూ.లక్ష, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధిస్తే రూ.25 వేలు, పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులందరికి రూ.10 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఈ విద్యా సంవత్సరంలో వెన్నెల, కామ్యకీ, బృంద, యశశ్విని, ప్రణమ్య వజ్రం, మహమ్మద్ ముస్కాన్, మహిత్ కుమార్, పంచముఖేష్, భువన, అర్పాభావం, సోమశేఖర్, పద్మ పూజిత, ముజసిం, లక్ష్మి చ దన 14 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో స్కాలర్షిప్లు అందుకున్న తీసుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయిలో చదువుకొని ఇలాగే పేద విద్యార్థులకు, బాగా చదువుకున్నటువంటి వాళ్లకు ఆర్థిక సహాయం చేసి అందరికీ మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరిస్పాండెంట్ డివిన్ నందకుమార్, ఎఓ భాస్కర్, పాఠశాల హెచ్ఎం గాయత్రి, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏ హెచ్ ఎం లు శశికళ, షేక్ అబ్దుల్ రజాక్, సతీష్ కుమార్, ఉపాధ్యాయులు ప్రాచీన, కీర్తి ప్రియ తో ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# యోగా పై విస్తృత ప్రచారం

**-ఎంజీఎం పాఠశాల భవనాలపై యోగాంధ్రా చిత్రాలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టిన విషయం విదితమే. ఇందులో భాగంగా పూర్తిస్థాయిలో యోగాపై ప్రజలకు అవగాహన కల్పించడం, చైతన్యం తీసుకొచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా హిందూపురం పట్టణంలో జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం స్థానిక ఎంజీఎం మైదానంలో పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ చైర్మన్ తో పాటు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజలకు చైతన్యం కలిగించేలా ఎంజిఎం మైదానం ప్రహరీ గోడల పైన యోగాంధ్రా చిత్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యోగాతో మానసికంగా, శారీరకంగా అందరూ ఆరోగ్యంగా ఉంటారని, ప్రతిరోజు అభ్యసనం చేస్తూ ప్రజలందరూ ఆరోగ్యకరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈఈ వాణి, మున్సిపల్ ఏఈ ధీరజ్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు

**-రైతులకు వ్యవసాయ అధికారుల అవగాహన**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రైతులు ప్రకృతి వ్యవసాయం సాగించడం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. బుధవారంపొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మలుగూరు, బీరేపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో మండల వ్యవసాయ అధికారి ఆర్.సురేంద్ర నాయక్ అధ్యర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మలుగూరులో రైతు అశ్వర్థనారాయణ ఒక ఎకరా పొలంలో ప్రకృతి వ్యవసాయంలోని పిఎండిఎస్ పద్ధతి (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) ద్వారా 5 రకాల ప్రధాన పంటలు సజ్జలు, అలసందలు, అనుములు , కందులు, మొక్కజొన్న, బయోడైవర్సిటీ చెందిన 20 రకాల పంటలకు సంబంధించిన విత్తనాల సాగుపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా తీగజాతి ఆకుకూరలు, కూరగాయలు వీటన్నిటి విత్తనాలను బీజామృతంతో కలిపి విత్తన శుద్ధి చేసి ఘన జీవామృతం తో కలిపి పొలం లో వెదజల్లడం జరిగింది. అనంతరం తొలకరి చినుకులకు మొలకలు రావడం జరుగు తుందని రైతులకు వివరించారు. అలాగే ఉద్యాన శాఖాధికారి మహేష్ నాయక్ మాట్లాడుతూ, డ్రిప్, స్ప్రింక్లర్స్ రాయితీతో అందజేయడం జరుగుతుందని, అవసరమైన రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పుష్పలత, రైతు సేవా కేంద్రం సిబ్బంది క్రిష్ణ, ప్రకృతి వ్యవసాయం అధికారి రవీంద్ర, సంజీవప్ప, నరసింహ మూర్తి , రైతులు పాల్గొన్నారు.

## శ్యాంసుందర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఫారెస్ట్ అధికారులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



బద్వేల్ రేంజ్ లో గతం లో పనిచేసిన క్రి.శ. శ్యాంసుందర్ ఎఫ్ బి ఓ అకాల మరణం తర్వాత వారి కుటుంబానికి రాష్ట్రం లోని ఫారెస్ట్ కుటుంబ సభ్యులు సహాయం చేసిన 1,33,000 వేల రూపాయలును బుధవారం కడపలో డీఎఫ్ఓ వినీత్ కుమార్ ఐఎఫ్ఎస్ చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందచేయడమైనది. కుటుంబం యొక్క దీనస్థితి నీ అర్థం చేసుకున్న డీఎఫ్ఓ డిపార్ట్మెంట్ పరంగా కుటుంబాన్ని ఆదుకుంటామని ప్రభుత్వ పరంగా ఏమైనా రావటానికి అవకాశం ఉంటే తప్పకుండా సహాయం చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఆర్థిక సహాయం అందించిన రాష్ట్రం లోని ఫారెస్ట్ అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీమతి ఆదినారాయణమ్మ, ప్రొద్దుటూరు ఫారెస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కరుణాకర్, సెక్రటరీ రమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుంకయ్య , ట్రెజరర్ పద్మనాభయ్య పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి పులివెందుల టౌన్



దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి 58వ పుట్టినరోజు సందర్భంగా వైకాపా నాయకులు, అభిమానులు పట్టణంలోని పార్నపల్లె రోడ్డు కోతి సమాధి సమీపంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి పేరు మీద ప్రత్యేక పూజలు చేయించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు అయ్యప్ప స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది నిరుపేదల పాలిటి పెన్నిధి

ప్రజాభూమి, పులివెందుల



ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల పాలిటి పెన్నిధి అని శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి అన్నారు. బుధవారం ఎమ్మెల్సీ నివాసంలో బాధితు లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల చిదంబరమయ్య కుటుంబానికి 1,50,500 ఆర్థిక సాయం

ప్రజాభూమి, పులివెందుల



ప్రొద్దుటూరు ప్రోహిబిషన్ అండ్ఎక్సైజ్ స్టేషన్ లో పీ సీగా గా విధులు నిర్వహిస్తు గుండెపోటు తో ఆకస్మికముగా మరణించిన పి.బాల చిదంబర య్య, సతీమణి కి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్, జయరాజు, కడప జిల్లా, ప్రొహిబిషన్ అండ్ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కడప, ప్రోహిబిషన్ అండ్ఎక్సైజ్ సూపరింటెండెంట్ జయ రాజు కడప, ఉమ్మడి కడప జిల్లా ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి కడప జిల్లా కాన్స్టేబుల్ అండ్ హెడ్ కాన్స్టేబుల్ అసోసియేషన్ వారి చేతుల మీద 1,50,500/- ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజా భూమి తొండూరు



అగడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2024-2025 సంవత్సరంలో పదవ తరగతి చదివి పాఠశాల ప్రథమ స్థానం సాధించిన డి.గంగా శ్రీ విద్య కు 3000 రూపాయలు మరియు ద్వితీయ స్థానం పొందిన బి.విష్ణుచరిత కు 2000 రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతులను సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మరియు అలవలపాటి రఘురామిరెడ్డిలు ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి ఆధ్వర్యంలో అందచేయటం జరిగింది , ఈ కార్యక్రమంలో మేకల చంద్రశేఖర్ రెడ్డి, ఇమామ్ సాహెబ్ ఆర్టిడి టీచర్, పాల్గొనడం జరిగింది, ప్రధానోపాధ్యులు మరియు పాఠశాల సిబ్బంది దాతలకు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించండి నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచండి

### ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజరు ఎస్. వి ప్రవీణ్ కుమార్ పిలుపు

ప్రజా భూమి తొండూరు



తొండూరు, మల్లెల గ్రామాలలో పర్యటించిన జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజరు ఎస్.వి ప్రవీణ్ కుమార్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతుల పంటలు పరిశీలించిన అనంతరం చీనీ పంటల రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై సూచనలు ఇచ్చారు. చీనీ ప్రధానంగా భూమి కాలి లేకుండా నవధాన్య సాగు చేసుకోవాలి వీటి వలన బూతాపం తగ్గును భూమి ఆరోగ్యంగా ఉంటుంది ప్రధాన పంట కు చీడ పీడలు రాకుండా ఉంటుంది చీనీ లో ద్రవ జీవామృతం స్ప్రే చేసుకోవాలి వాటి వలన పురుగులు తెగుళ్లు రాకుండా మొక్క ఆరోగ్యంగా పెరుగును చెట్టు పాదాల్లో లైవ్ మల్చింగ్ చేసుకోవాలి వీటివల్ల కలుపు నివారణ జరుగును భూమి లో సూక్ష్మ జీవులకు ఆహారం అందించి ప్రధాన పంట ఆరోగ్యంగా పెరుగును పొలం లో జీవవైవిధ్యం పెరిగి పురుగుల ఉధృతి తగ్గించుకోవచ్చుని , భూమి సారవంతం అవుతుందని తెలియచేసారు. ఈ విధంగా గ్రామంలోని చుట్టుపక్కల రైతులతో ప్రకృతి వ్యవసాయం చేయించాలని సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో ,ఎన్ ఎఫ్ ఏ నరసింహారెడ్డి, యూనిట్ మాస్టర్పాల్గొన్నారు.

## ప్రమాదకరమైన గుంతలు..!అవస్థల్లో ప్రజలు: కోర్టు ఆదేశాలను పాటించని అధికారులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :





పోరుమామిళ్ల పట్టణంలో రెడ్డినగర్, ఆది ఆంధ్రాపాలెం ,ఎస్టీ కాలానివాసు లు ఎటు వెళ్లినా ఆ గుంతల్లోకి వెళ్లి ప్రమాదాల భారినపడి మంచానికి పరిమితము అవుతున్నారని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న సెక్రెటరీ ఫణి రావులు పేర్కొన్నారు. వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని రంగసముద్రం పంచాయతీలోని మెయిన్ రోడ్డు, పెట్రోల్ బంక్ ప్రక్కన ఎస్టి కాలనీ పోయే దారిని పరిశీలిం చడం జరిగింద న్నారు. అడుక్కోగుంత ఏర్పడి ప్రమాదల భరితంగా మారింది. ప్రాతినిధ్యం వందలాది మంది విద్యార్థులు, ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు వివిధవాహ నాలలో స్కూలుకు వెళ్లేబస్సులు ప్రయాణం చేస్తుంటా యన్నారు. కారణం ఈ రహదారికి ఇరువైపులా పెద్ద పెద్ద ఇల్లు కట్టి ఎత్తుగా మట్టి పోసి ఉండటం ,మరుగుదొడ్ల నీరు, మురి కి నీరు,కుళాయిల నుండి నీళ్ళు రోడ్డుపై కి వదిలియడంతో నీరంతా చేరి పెద్ద గుంతలు ఏర్పడి నేడు అందరికి ప్రాణసంకటంగా మారిందన్నారు. అక్కడ గుంతలు వర్షం నీరు నిల్వ ఉండి పెద్దగుంతలు ఏర్పడిందన్నారు. రోడ్డులో కనీసం పాదచారులు కూడా నడిచే పరిస్థితి లేదన్నారు. ఈ రోడ్డులో స్కూల్ బస్సులు,ఆటో లు,ఇంటి నిర్మాణం కు మెటీరియల్ తెచ్చేందుకు లారీలు,భారీ వాహనా లు నిత్యం తిరుగుతుంటాయన్నా రు.గత సంవత్సరం నుండి ఇదే స్థితిలో ఉందన్నారుఎనిమిదినెలలక్రితం ఆలిండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగనన్న, సెక్రెటరీ ఫణి రావు కోర్టు ను ఆశ్రయించడం జరిగిందన్నారు. బద్వేల్ కోర్టుజడ్జి రెవెన్యూ అధికా రులకు,ఆర్ అండ్ బి అధికారులకు నోటీసులు జారీ చేసి,కోర్టుకు పిలి పించడం జరిగిందన్నారు.దీంతో అధికారులు త్వరగా రోడ్డుకు మరమ్మత్తులు చేసి, అందరికి సౌకర్యవంతంగా చెస్తామని రాతపూర్వకంగా కోర్టుకు తెలియజేశారన్నారు. కానీ సంవత్సరం దాటినా వారు కోర్టుకు రాసిచ్చిన విన్నపాన్ని మరచిపోయి మరమ్మతులు చేయకుండా నిర్ల క్ష్యంగా వ్యవహరి స్తున్నారన్నారు. ఇప్పటికైనా తమ తప్పులు తెలుసు కొని త్వరగా ఈ రోడ్డుకు మరమ్మ తులు చేయాలని,లేని పక్షంలో కడప జిల్లాకలెక్టర్ కి, కోర్టుకు ఫిర్యా దు చేస్తామన్నారు. ప్రజల ప్రాణాల తో చెలగాటం ఆడకుండా త్వరగా ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేయవ లసిందిగా ఆలిండియా హ్యూమన్ రైట్స్ డిమాండ్ చేశారు.

## డి ఎస్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుస్తుల పంపిణీ

ప్రజాభూమి పులివెందుల టౌన్



సహృదయుడు, సేవాతత్పరుడు, అందరివాడుగా పేరుగాంచిన దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి విలక్షణమైన ప్రజానేత అని, ఎన్ని కష్టాలు,ఇబ్బందులు, అవరోధాలు, అపనిందలు వచ్చినా, మొక్కవోని ఆత్మవిశ్వాసంతో, అకుంఠితమైన దీక్షాదక్షతతో, తన జీవితాంతం వైయస్ కుటుంబాన్నే నమ్ముకుని, తనకు తోడుగా ఉన్న కార్యకర్తల శ్రేయస్సుకోసం అహర్నిశలు శ్రమించే ప్రజానాయకుడు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, అన్ని ఆటుపోట్లను అధిగమించి, సచ్చీలుడిగా, పునీతుడిగా పులివెందుల జనజీవన స్రవంతిలోకి పునరాగమనం చేసే రోజు మరెంతో దూరంలో లేదని, గురువు జన్మదినోత్సవాన్ని శిష్యుడు అర్కటవేముల డేనియల్ ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తూ, సమాజంలో అత్యంత వెనుకబడ్డ అవయవాలులేని వికలాంగులకు చేయూతనందించడం అభినందనీయమని వైయస్సార్సీపి దివ్యాంగుల విభాగం పులివెందుల నియోజకవర్గ కన్వీనర్ చాగలేటి భాస్కర్ పేర్కొన్నారు.దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి 58వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, క్రిస్టియన్ లైన్ డేనియల్ , కౌన్సిలర్ అరకటవేముల సుజాత ఆర్థిక సహాయంతో పులివెందుల పట్టణం వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో 50 మంది దివ్యాంగులకు చాగలేటి భాస్కర్ చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. అంతకుముందు డిఎస్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో శంకర్ రెడ్డి జన్మదినోత్సవ కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. తదనంతరం అర కటవేముల డేనియల్ ఆధ్వర్యంలో రోడ్లపైన ఆకలితో అలమటిస్తున్న నిరాశ్రయులకు, యాచకులకు డిఎస్ఆర్ యువసేన సభ్యులు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దివ్యాంగుల మున్సిపల్ కన్వీనర్ శీలం సునీల్ కుమార్, వికలాంగుల నెట్ వర్క్ నాయకులు రఘునాథరెడ్డి, శివాజీ, ప్రభాస్, డి ఎస్ ఆర్ యువసేన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ అగ్రి ల్యాబ్ అధికారుల పర్యవేక్షణ లోపం: ల్యాబ్ ఆవరణలో అలుముకున్న పిచ్చి మొక్కలు

### విష సర్పాల భయంతో అటువైపు కన్నెత్తి చూడని అధికారులు

ప్రజాభూమి, పులివెందుల




విత్తు బాగుంటే,పంట బాగుంటుంది.పంట బాగుంటే నాణ్యమైన దిగుబడులు, నాణ్యమైన దిగుబడులు వస్తే ధరలు బాగుంటాయి. ఇవన్నీ బాగుంటే రైతు సుభిక్షంగా ఉంటాడు అనే దిశగా గత ప్రభుత్వం నకిలీ విత్తనాలు, ఎరువులను పరీక్షించేందుకు కోట్లు వెచ్చించి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వైయస్సార్ అగ్రి ల్యాబ్ ను ఏర్పాటు చేసింది. అయితే అవన్నీ బాగుండాలంటే ముఖ్యం గా ల్యాబ్ తెరిచి ఉండాలి, ల్యాబ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి అని అధికారులు తెలుసుకో లేకపోయారు. వైయస్సార్ అగ్రి ల్యాబ్ కు అధికా రుల పర్యవేక్షణ కరువైంది. దీంతో అక్కడ ల్యాబ్ ఉందనే విషయం అటు అధికారులు ఇటు రైతులు మరిచిపోయారు.ల్యాబ్ ఆవరణలో పిచ్చి మొక్క లు ఏపుగా పెరిగి దర్శనమిస్తున్నాయి. పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో ల్యాబ్ లోకి విషసర్పాలు ఎక్కువగా వస్తున్నాయి అని అందుకే అధికారులు ల్యాబ్ ను తెరవడం లేదని కొందరు చెబుతున్నారు. వైయస్సార్ అగ్రి ల్యాబ్ ను ప్రతి రోజు తెరుస్తూ,పరిసరాలను శుభ్రపరచుకుంటే విష సర్పాలు ఎందుకొస్తాయని అధికారులు ల్యాబ్ వైపు కన్నెత్తి చూడకపోవడం వలన శిథిలావస్థకు చేరుకొనే స్థితికి చేరుకుందని కొందరు రైతులు చెబుతున్నారు. ఉన్నత అధికారులు మాత్రం రైతులకు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పొలం పిలుస్తుంది కార్యక్రమంలో చెబుతు న్నారు. రైతులకు ఎంతగానో ఉపయోగపడే నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను పరీక్షించే ల్యాబ్ గురించి ఎందుకు చెప్పడం లేదు అని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి మండల వ్యవసా య అధికారులచే వైయస్సార్ అగ్రి ల్యాబ్ లో విత్తన,ఎరువుల పరీక్షల గురించి తెలియజేసి వైయస్సార్ అగ్రి ల్యాబ్ ను రైతులకు అందుబాటు లోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

## డిగ్రీ ప్రవేశాలు ఎప్పుడో....!!! -విడుదల కాని షెడ్యూల్-ఆందోళనలో విద్యార్థులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

డిగ్రీ ప్రవేశాల విషయంలో ఉన్నత విద్యాశాఖ తీవ్ర జాప్యం చేస్తోంది. గత ఏడాది కూడా ఇలాగే ఆలస్యంగా అడ్మిషన్ల ప్రక్రియను చేపట్టడంతో అనేక కళాశాలల్లో పదుల సంఖ్యలో సీట్లు మిగిలిపోయాయి. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయ పరిధిలో ఉన్న 83 కళాశాలల్లో సగానికి పైగా కళాశాలల్లో 50 శాత సీట్లు కూడా భర్తీకాలేదు. దీనికి ప్రధాన కారణం అడ్మిషన్లు ఆలస్యం కావడమేనని కళాశాల వర్గాలు ఆవేదన వ్యక్తం చేశాయి. గత ఏడాది తలెత్తిన ఇబ్బందులను కనీసం ఈ ఏడాదైనా ఎదురు కాకుండా ఉండాలంటే వేగంగా అడ్మిషన్ల ప్రక్రియ పూర్తిచేయాలని ఉన్నత విద్యా శాఖకు పలు కళాశాలల ప్రతినిధులు ఇప్పటికే విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ఉన్నత విద్యాశాఖ పూర్తిస్థాయిలో దృష్టి సారించడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల ప్రక్రియ ఇప్పటికీ ప్రారంభం కాలేదు. ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలై రెండు నెలలు పూర్తి అవుతున్నప్పటికీ ఇప్పటి వరకూ డిగ్రీ ప్రవేశాలకు సంబంధించిన షెడ్యూల్ కూడా విడుదల చేయలేదు. దీంతో ఇంటర్ పూర్తి చేసుకుని డిగ్రీలో చేరాలనుకున్న విద్యార్థులందరూ అయోమయంలో ఉన్నారు. ఇంటర్మీడియట్ ఫలితాలు ఏప్రిల్ నెలలోనే విడుదలయ్యాయి. అయితే నేటికీ డిగ్రీ అడ్మిషన్లు సంగతి ప్రభుత్వం తేల్చకపోవడంతో డిగ్రీలో చేరి చదవాలనుకుంటున్న విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికే విద్యా సంవత్సరం పునఃప్రారంభమైంది. ఈ నెల 12 నుంచి పాఠశాల మలు తెరిచారు. ఇంటర్ తరగతులు కూడా ఈ నెల ఒకటి నుంచే జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో డిగ్రీ అడ్మిషన్లపై ప్రభుత్వం నేటికీ స్పష్టత ఇవ్వలేదు. దీంతో వేలాది మంది విద్యార్థులు అయోమయానికి గురవు తున్నారు. ఇంటర్మీడియట్ ఫలితాలు వచ్చి రెండు నెలలు అయినప్పటికీ డిగ్రీ అడ్మిషన్లకి అవకాశం ఇవ్వకపోవడంతో ఇంజనీరింగ్ కాలేజీల మనుగడ కోసమా అనే అనుమానాలను పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు. మొదటి కౌన్సిలింగ్ 15 నుంచి 20 రోజులు పడే అవకాశం ఉంది. వారం పాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుంది. మరో 10 రోజుల పాటు వెబ్ ఆప్షన్లు, సీట్ల కేటాయింపు ఉంటుంది. ఇలా మూడు విడతలుగా అడ్మిషన్ల ప్రక్రియ జరపాల్సి ఉంది. దీనికి 2 నెలలు పైనే సమయం పడనుంది. ఇప్పటికే హిందూపురం, అనంతపురం తదితర ప్రాంతాలల్లో పలు ప్రైవేట్ కళాశాలలు తరగతులు ప్రారంభించేశాయి. ప్రభుత్వం అధికారికంగా అడ్మిషన్లు ప్రక్రియను ప్రారంభించకుండానే ఫీజులు వసూళ్లను కూడా మొదలెట్టాయి. ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ లేక పోవడంతో విద్యార్థులు విద్యాసంవత్సరాన్ని కొంత భాగం కోల్పోయే ప్రమాదం ఉంది. చదువులకు దూరంగా ఉండటం వలన చెడు వ్యసనాలకు గురయ్యే ప్రమాదం ఉందంటూ తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారైనా అడ్మిషన్లకు సంబంధించి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

### మిగులుతున్న సీట్లు.....!

శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో 86 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 73 ప్రైవేటు, 10 ప్రభుత్వ, మూడు అటానమస్ కాలేజీలు ఉన్నాయి. ఆయా కాలేజీల పరిధిలో సుమారు 35 వేలకు పైగా సీట్లు ఉన్నాయి. సాధారణంగా అయితే 60 నుంచి 70 శాతం మేర సీట్లు భర్తీ అవుతుంటాయి. అయితే గడిచిన మూడేళ్ల నుంచి అడ్మిషన్లు ప్రక్రియ ఆలస్యం అవుతుండడంతో భారీగా సీట్లు మిగిలిపోతున్నాయి. గత ఏడాది అడ్మిషన్లు ప్రక్రియను ఆలస్యంగా నిర్వహించడం, మూడు విడతలకు మధ్య ఎక్కువ రోజులు ఖాళీ రావడంతో ప్రవేశాలు మరింత తగ్గాయి. గత విద్యా సంవత్సరం దాదాపు 40 కళాశాలలకు పైగా 50 శాతం సీట్లు కూడా భర్తీ కాలేదు. కొన్ని గ్రూపుల్లో అయితే 10 నుంచి 15 మంది మాత్రమే చేరారు. విద్యార్థులు సంఖ్య తగ్గిన అనేక గ్రూపుల్లో అడ్మిషన్లు నిలిపివేయాలని ఆయా కళాశాలలు నిర్ణయించాయి. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది అయినా ప్రవేశాలకు సంబంధించిన ఇబ్బందులు లేకుండా చూడాలని ఉన్నత విద్యాశాఖను ప్రైవేటు కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. వేగంగా అడ్మి షన్లు ప్రక్రియను చేపడితే ప్రవేశాలు పెరుగుతాయని, తద్వారా కాలేజీల నిర్వహణ సులభతరమవుతుందన్న భావనను వ్యక్తం చేశారు. అయితే కాలేజీల వినతిని ఉన్నత విద్యా శాఖ ఏమాత్రం పట్టించుకోలేదు. ఇప్పటికీ ప్రవేశాలకు సంబంధించిన షెడ్యూల్ ఇవ్వలేదు. దీంతో గత ఏడాది మాదిరిగానే జాప్యం జరిగే అవకాశం ఉందని వాపోతున్నాయి. షెడ్యూల్ విడుదల చేసిన తరువాత మూడు దశల్లో అడ్మిషన్లు ప్రక్రియ పూర్తి చేయడానికి కనీసం రెండు నెలలు సమయం పడుతుందని, అది కూడా వేగంగా చేస్తేనని కళాశాలల యాజమాన్యాలు చెబుతున్నాయి. ప్రవేశాలు కల్పించడం ఆలస్యమైతే సీట్లు భారీగా మిగిలిపోతాయని చెబుతున్నారు. ఆగస్టు నెలలోగా అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేస్తే కొంతలో కొంతైనా మేలు కలుగుతుందన్న భావనను ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు వ్యక్తం చేస్తున్నాయి. ఉన్నత విద్యాశాఖ ఎప్పటి నుంచి డిగ్రీ ప్రవేశాలకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభిస్తుందో వేచిచూడాల్సిందే.

ప్రజాభూమి


## మాజీ ఎంపీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్న అన్నా




ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,మొదటి నుంచి స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ప్రజలకు అనేక సేవలుచేస్తూతననిబద్ధత,నిజాయితీ,పారదర్శకత వంటి లక్షణాలు పులిమిపుచ్చుకున్న వ్యక్తి భాస్కర్ రెడ్డి ,అలాంటి వ్యక్తిని అక్రమంగా లిక్కర్ స్కామ్ లో అరెస్టు చేయటం చాలా దురదృష్టకరం ఆయన అరెస్టునుఖండిస్తున్నాను అనిమార్కాపురం వైసిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్న వెంకట రాంబాబు అన్నారు

## కూటమి ప్రభుత్వాని కి కృతజ్ఞతలు తెలిపిన రజక సంఘం నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం ఆరంభంలోనే ప్రభుత్వ / ప్రైవేటు పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి కూడ "అమ్మకు వందనం" పథకం వర్తింపజేయడం చాలా సంతోషించాల్సిన విషయమని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ ఒక ప్రకటన తెలిపారు. పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని మంచి ఉద్దేశంతో తీసుకొచ్చిన పథకం ఇది అనీ ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రతి ఇంట్లో చదువుకునే విద్యార్థులు ఎంతమంది ఉన్నా వాళ్ళకి ఈ పథకం వర్తిస్తుందని ఇలాంటి మంచి పథకాన్ని రూపకల్పన చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి , రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పురందేశ్వరి కి ప్రత్యేకకృతజ్ఞతలుతెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 67,27,164 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు వారి ఖాతాల్లో 8,745 కోట్ల రూపాయలను ప్రభుత్వం జమ చేసిందని శంకర్ వివరించారు. ఈడబ్బును పేదవిద్యార్థులవిద్యాభివృద్ధికిఉపయోగించుకుంటారని వారి.ఉన్నతచదువులకు ఉపయోగపడతా యని ఆయన ఆకాంక్షించారు.ఇలాంటి ప్రభుత్వ కర్యక్రమాల వలన ఆంధ్రప్రదేశ్ లో రానున్న రోజుల్లో అక్షరాస్యత గణనీయంగా పెరుగుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ముందు చూపుతో చేసినటువంటి ఈ విద్యాపరమైన కార్యక్రమానికి మిగతా రాష్ట్రాలు కూడా మన రాష్ట్ర ప్రగతి వైపు చూసేలా చేస్తున్నాయని ఆయన తెలిపారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బజార్ బ్రాంచ్‌లో రక్తదాన శిబిరం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురంలోని కాలేజీ రోడ్డులో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బజార్ బ్రాంచ్ 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, బ్యాంక్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సిఎస్ ఆర్ కార్యక్రమాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ఈ రక్తదాన శిబిరంలో బ్యాంకు ఉద్యోగులు, కస్టమర్లు సహా 50 మందికి పైగా పాల్గొని మానవతా దృక్పథాన్ని చాటారు. రక్తదానం చేయడం వల్ల ఒక్కో రక్త?నిట్ ఒకరి ప్రాణాన్ని కాపాడగలదని ఎస్బీఐ హ్యూమన్ రిసోర్స్ మేనేజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు.అలాగే, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తమ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని, అదే సమయంలో ఇతరుల ప్రాణాలను రక్షించవచ్చని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ శిబిరం లో ఉదయాన్నే ప్రారంభమై మధ్యాహ్నం వరకు కొనసాగింది

## అరుదైన గుర్తింపు పొందిన డాక్టర్ కప్పగంతులకు అభినందించినలు కాంగ్రెస్ అధికార ప్రతినిధి షేక్ సైదా

ప్రజభూమి మార్కాపురం



మార్కాపురం కవిగా, రచయితగా, వ్యాఖ్యాతగా, పరిశోధనల పర్యవేక్షకునిగా, ప్రిన్సిపాలుగా పనిచేస్తూ 'ఆసియా ఖండస్థాయి ప్రశంసనీయ వ్యక్తుల'జాబితాలో (ఆసియన్ అడ్మిరబుల్ అచివర్స్ 2025) స్థానం సంపాదించుకున్న శ్రీసాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన శాస్త్రిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ సైదా ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు..పార్టీ వ్యవహారాల పరిశీలనలో బుధవారం మార్కాపురం వచ్చిన షేక్ సైదా ప్రత్యేకంగా శ్రీసాధన డిగ్రీ కళాశాలను సందర్శించి డాక్టర్ కప్పగంతులను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ చేసిన కృషిని పరిశీలించిన షేక్ సైదా వెనుకబడిన పశ్చిమ ప్రకాశం నుండి విద్యా, సామాజిక, సాంస్కృతిక రంగాలలో పనిచేస్తూ ఖండాంతర గుర్తింపు సాధించడం గర్వకారణమని ప్రశంసించారు.. కొత్త ఢిల్లీకి చెందిన రిఫెసిమెంటో ఇంటర్నేషనల్ అదే పరిశోధనా సంస్థ రవి భూషణ్ సంపాదకత్వంలో 1980 నుండి సర్వే చేస్తూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి చొప్పున ఆసియా ఖండ స్థాయిలో వివిధ రంగాల వ్యక్తుల కృషిని గుర్తిస్తూ బయోగ్రాఫికల్ పుస్తకాలు ప్రచురిస్తున్నది.ఇదే సంస్థ తమ మూడవ ప్రచురణలో 40 సంవత్సరాల క్రితం గుద్లూరులో గ్రంథపాలకునిగా పనిచేసే సమయంలో తండ్రి వేణుగోపాల కృష్ణమూర్తిని గుర్తించగా అదే పరిశోధనా సంస్థ,సంపాదకులు ఇప్పుడు మధుసూదన్ ను గుర్తించడం ఒక ఆసక్తికరమైన సంఘటనగా షేక్ సైదా పేర్కొన్నారు.

## జర్నలిస్ట్ ని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం వేములకోట పంచాయతీ నందు సీనియర్ పాత్రికేయులు సాక్షి మార్కాపురం నియోజకవర్గ ఆర్సీ ఇంచార్జి గోపాలుని లక్ష్మీ నరసింహారావు ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధ పడుతు విజయవాడ నందు శాస్త్ర చికిత్స అనంతరం వారి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు మరియు మునిసిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డయేరియాపై అవగాహన తప్పనిసరి..!

ప్రజా భూమి,చంద్రగిరి:



ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అనుసరించి డయేరియా పైప్రజలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ డెమో కిరణ్ కుమార్ అన్నారు.చంద్రగిరి మండల పరిధిలో బుధవారం నరసింగాపురం,దిగువ రెడ్డివారి పల్లి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ చంద్రగిరి కోలోకేటడ్ నరసింగాపురంప్రాథమిక ఆరోగ్య కేంద్రము, దిగువ రెడ్డి గారి పల్లి నందు 104 సెషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భముగా వారు ఎన్ సి డి, సిడి, అభా ఐడి, ఆర్ సి హెచ్, తదితర పలు అంశాల పై సమీక్షించారు. ఎన్ సిడి/ సిడి సర్వే, అభా ఐడి వేగవంతం చేయాలని పెర్ఫార్మా న్స్ పెంచాలని ఆదేశించారు. రికార్డులు పరిశీలించారు. స్టాఫ్ డయేరియా కార్యక్రమము పైన విస్తృత ప్రచారం చేయాలన్నారు.గ్రామాలలో అంటు వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే సిబ్బందికి పలు సూచనలు జారీ చేసారో104మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ, సూపర్వైజర్ శ్యామల, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 24న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రఅధ్యక్షులు షర్మిల రెడ్డి జిల్లా పర్యటన

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి విస్తృత స్థాయి పర్యటనలో భాగంగా రేపు 24 తారీకు ఒంగోలు పట్టణంలో వస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలోని పలు సమస్యలమీదచర్చజరుగుతుందని తెలిపారు ముఖ్యంగామార్కాపురం నియోజవర్గం. ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి వెలుగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని అలాగే మార్కాపురం జిల్లాగా చేయాలని. అలాగే అసంతృప్తిగా ఉన్నటువంటి మార్కాపురం మెడికల్ కాలేజీ పనులు మొదలు పెట్టాలని. అలాగే మార్కాపురం ఒకప్పుడు మార్కాపురం పలకలకు ప్రసిద్ధిగాంచిన పరిశ్రమలుగా పిలుచుకునేవాళ్ళు. కానీ ఈనాడు ఆ పరిస్థితి లేదు అందుకని మార్కాపురంలో పరిశ్రమలు తేవాలని. అలాగే ఒంగోలు పాలకేంద్రం లక్ష కుటుంబాలకు పైగా ఆశ్రమం ఇచ్చే ఈ పాల కేంద్రం తెరవాలని. అలాగే అబ్దుల్ కలాం పేరు మీద నిర్మించిన టువంటి త్రిబుల్ ఐటీ కళాశాల శాశ్వత భవనాలు నిర్మించాలని. అలాగే పొగాకు రైతులు అని ఆదుకోవాలని మరియు అలాగే బొప్పాయి రైతులని ఆదుకోవాలని అలాగే మార్కాపూర్ షాదీ ఖానా గత ఎన్నో సంవత్సరాల నుంచి దాన్ని పూర్తి చేయాలని పరిస్థితి మరియు వీటన్నిటికీ దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలు శ్రీకారం చుట్టు పడుతుందని చెప్పారు. మరియు ముఖ్యంగా పార్టీని డెవలప్మెంట్ చేసుకోవడం కోసం గ్రామస్థాయి నుంచి ప్రత్యేకమైనటువంటి ప్రణాళికలు రూపొందించు కొని గ్రామ కమిటీలు మరియు మండల కమిటీలు. వేసాము అని అన్నారు. ఈ సమావేశానికి మార్కాపూర్ టౌన్ ప్రెసిడెంట్ ఇమ్రాన్. డిస్టిక్ మైనార్టీ ప్రెసిడెంట్ అబ్దుల్ షంషేర్. డిస్టిక్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ మహబూబి మార్కాపురం మండల అధ్యక్షులు వి రమేష్ అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రిహానా భాను షేక్ హుస్సేన్ తర్లపాడు మండల అధ్య క్షులు. ఇమ్మానియేల్ కొనకల మెట్ల మండల అధ్యక్షులు. షేక్ అబ్దుల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు

## చెవిరెడ్డి అక్రమ అరెస్టుపై చంద్రగిరి రగులుతోంది..

ప్రజాభూమి, తిరుపతి రూరల్




చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. సేవ్ డెమొక్రసీ.. సేవ్ ఏపీ.. వి సపోర్ట్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ ముందున్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఏపీలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి అరెస్టులు కూటమి ప్రభుత్వ అరాచకాలకు పారాకాష్టగా భావిస్తున్నామని, అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. చెవిరెడ్డి అక్రమ అరెస్టును సంఘటితంగా ఎదుర్కొంటామని, ఆయనకు ఏ సబంధంలేని లిక్కర్ స్కాంలో అక్రమంగా అరెస్టు చేసిన చెవిరెడ్డి అతి త్వరలో కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. అరెస్టులతో చెవిరెడ్డిని భయపెట్టలేరని, ఉధ్యమమే ఊపిరిగా పెట్టుకున్న నాయకుడు చెవిరెడ్డి అన్నారు. అసలు చెవిరెడ్డిని ఎందుకు అరెస్టు చేశారు.. చంద్రగిరి ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకున్నందుకు అరెస్టు చేశారా..? కరోనాలో పార్టీలకు అతీతంగా అందరినీ కాపాడినందుకు అరెస్టు చేశారా..? పండుగలు వస్తే ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకులా కానుకలు పంపించి ప్రజల కళ్లలో ఆనందం చూసినందుకు అరెస్టు చేశారా..? కోట్ల రూపాయలు ఖర్చు చేసి పల్లె ప్రగతిని పరుగులు పెట్టించినందుకు అరెస్టు చేశారా..? దేనికోసం..? సిట్ అధికారులు ఎవ్వరి కళ్లలో ఆనందం చూడటానికి ఇదంతా చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెవిరెడ్డికి ఆయన కుటుంబానికి అండగా నిలబడి సైనికుల్లా పనిచేస్తామని స్పష్టం చేశారు.

## అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాం: చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

ప్రజాభూమి,విజయవాడ



కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక తమ కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తుందని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చిన్న కుమారుడు హర్షిత్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మా అన్నపై మొదట హత్య కేసు పెట్టారు. మా నాన్నపై ఫాక్సో కేసు పెట్టారు. కేసుల పేరుతో లుక్ అవుట్ నోటీసులు ఇచ్చి వేధింపులకు గురి చేస్తున్నారు" అని హర్షిత్‌రెడ్డి పేర్కొన్నారు. లిక్కర్ వల్ల మా కుటుంబం మొత్తం నాశనమైంది. మేము లిక్కర్ ఎప్పుడూ పంచ లేదు, విక్రయించలేదు. మాపై తప్పుడు కేసులు పెట్టారు. న్యాయ స్థానంలో తేల్చుకుంటాం. మా గన్ మ్యాన్, పీఏ, మా సిబ్బందినీ కూడా బెదిరిస్తున్నారు. లిక్కర్ కేసులో ఏ విచారణకైనా సిద్ధంగా ఉన్నాం. మా వ్యాపార పనుల రీత్యా విదేశాలకు వెళ్తుంటే పారిపోతున్నామని ప్రచారం చేస్తున్నారు. మా పై పెట్టిన అక్రమ కేసులను మేము ధైర్యంగా ఎదు ర్కొంటాం. మా అన్నపై కేసు పెట్టారు.. మా నాన్నపై కేసు పెట్టారు. నేను మా అమ్మ మాత్రమే మిగిలి ఉన్నాం. మాపై కేసులు పెట్టినా కూడా మేము సిద్ధంగా ఉన్నాం" అని హర్షిత్‌రెడ్డి చెప్పారు.

## మా పాఠశాల మాకే కావాలి :చిన్నపిల్లల భవిష్యత్తు నాశనం చేయకండి

### పీ వీ పురం గ్రామస్తులు

ప్రజా భూమి, రామచంద్రపురం




రామచంద్రపురం మండలం ప్రసన్న వెంకటేశ్వరపురం పంచాయతీ, గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎదుట బుధవారం విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు, గ్రామస్తులు మా పాఠశాల మాకే కావాలి, మా పిల్లల భవిష్యత్తు నాశనం చేయకండి, వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా పంచాయతీలో 1972లో స్థాపించిన మొట్టమొదటి ప్రభుత్వ పాఠశాల లో ఎంతోమంది విద్యను అభ్యసించి చాలా ఉన్నత స్థాయికి వెళ్లారని, అలాంటి పాఠశాల లో 40 మందికి పైగా విద్యార్థులు ఇప్పుడు చదువుతున్న వారందరినీ మా గ్రామానికి దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ దూరంలో ఉన్న బలిజపల్లి పాఠశాలకు వెళ్ళమనడం ఎంతవరకు న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. 14 మంది విద్యార్థులు ఉన్న బలిజపల్లి గ్రామం కి 40 మంది విద్యార్థులను పంపించడం ఎలా జరుగుతుందని తెలియజేశారు. పాఠశాల భవనం కొరత ఉన్న మా పాఠశాలను మేమే బాగు చేసుకుంటామని, బలిజపల్లికి చిన్న పిల్లలు వెళ్లాలంటే ఒకటిన్నర కిలోమీటర్ తిరుపతి పచ్చికాపలం ప్రధాన రహదారి అని ఒకటవ తరగతి రెండవ తరగతి చిన్న పిల్లల ఎలా నడిచి వెళతారని ,అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తల్లిదండ్రులు తెలియజేశారు. పంచాయతీలోని ఆరు గ్రామాల బడుగు బలహీనవర్గాల పిల్లలు ఇక్కడే చదువుతున్నారని, మా పిల్లల భవిష్యత్తునులు నాశనం చేయొద్దని అధికారులను ప్రభుత్వాన్ని అందిస్తున్నామని తెలియపరిచారు. మా పిల్లల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని మా పాఠశాల మాకే ఉండాలని కోరారు. పాఠశాలను మార్చే ఉద్దేశం మానుకోవాలని పాఠశాలలు మార్చితే పంచాయతీలోని గ్రామస్తులందరూ ఎమ్మార్వో, కలెక్టర్ కార్యాలయాలలో నిరసన తెలియపరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు



## మహిళా దినోత్సవం పేరుతో మహిళలకు కుచ్చుటోపి 100 రోజులైనా అందరిని నిత్యవసర సరుకులు

ప్రజాభూమి ,రామచంద్రపురం



మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రామచంద్రపురం మండలం వెలుగు ఏపిఎం గురు మూర్తి ఆదేశాలతో సీసీలు, సంఘమిత్రాలు డ్వాక్రా సంఘ సభ్యులు , మహిళలచే నిత్యవసర వస్తువులు మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ సభ్యష రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్ యాప్ లో డబ్బులు చెల్లించి సరుకులు బుక్ చేయాలని పదేపదే ఒత్తిడి చేసి సరుకులు బుక్ చేయించారు. ప్రతి వస్తువుకు 35 రూపాయలు డెలివరీ చార్జీ కూడా డబ్బులు చెల్లించారు. మండలంలోని అన్ని పంచాయతీలోని డ్వాక్రా సంఘ సభ్యులు, మహిళలు 50 రూపాయల నుంచి 500, వెయ్యి రూపాయలతో ప్రతి ఒక్కరూ నిత్యవసర సరుకులు, డ్రెస్ మెటీరియల్స్, చివరకు చీపురు కట్టలతో సహా డబ్బులు చెల్లించి బుక్ చేశారు. మండలంలోని సంఘమిత్రాలు కూడా పై అధికారుల ఒత్తిడితో టార్గెట్ ను అధికమించడానికి వారు కూడా యాప్ లో డబ్బులు చెల్లించి సరుకులు బుక్ చేశారు. దాదాపు 2 లక్షల నుంచి 3 లక్షల వరకు సరుకులు యాప్ ద్వారా డబ్బులు చెల్లించారు. దాదాపు 100 రోజులు పైన అవుతున్న ఇంతవరకు సంఘ సభ్యులకు, మహిళలకు ఎలాంటి సరుకులు అందలేదు. మహిళా సభ్యులు పదేపదే సంఘమిత్రాలను అడుగుతున్న మీ మాదిరిగా మేము కూడా చాలా డబ్బులు చెల్లించామని తెలిపారు. మండల ఏపీఎంను పలుమార్లు సంఘమిత్రాలు, డ్వాక్రా మహిళలు నిలదీయగా తనకేమి సంబంధం లేదని జిల్లా స్థాయి అధికారులను అడగాలని మాట దాటేస్తున్నారు. మహిళా దినోత్సవం పేరుతో మహిళలను మోసం చేయడం ఎంతవరకు న్యాయమని మండలంలోని మహిళలు వాపోతున్నారు. మండల స్థాయిలో మాకు న్యాయం జరగకపోతే, చెల్లించిన డబ్బులు, లేదా సరుకులు అందకపోతే మండలంలోని డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## బిజెపి మండల సర్వసభ్య సమావేశం..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి బిజెపి మండల సర్వసభ్య సమావేశం ఢిల్లీ హెూటల్ సమావేశ మందిరములో నిర్వహించారు.ఈ సమావేశానికిరాష్ట్ర బిజెపి కార్యదర్శి ఎన్.ముని సుబ్రహ్మణ్యం,జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకట మునిముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాలలో జరిగి నటువంటిసంక్షేమ పథకాలు గురించి వివరించారు.ప్రధానమంత్రిపేరటఉన్న గరీబ్ కళ్యాణి అన్న యోజన, ఆవాస్ యోజన, సురక్ష భీమాయోజనపథకం ,ఆయుష్మాన్ భారత్,కిసాన్ సామాన్ నిధి,పసల బీమా యోజన,ఆయుష్మాన్ భారత్,నారి శక్తి యోజన,మాతృ వందన యోజన,ముద్ర యోజన,సూర్య ఘర్ యోజన,ఉడాన్ పథకంఅలాగే అయోధ్య రామ మందిరం, 370ఆర్టికల్,ఆపరేషన్ సింధూర్ఇలా అనేక కార్యక్రమాలు విజయవంతంగా నడుస్తున్నా యన్నారు.ఈ 11 సంవత్సరాలలోవికసిత్ భారత్ సుపరిపాలనపై పేదల సంక్షేమకార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలోటి. సుబ్రమణ్యం యాదవ్, మునిగంగిరెడ్డి, ఏ.వి.ప్రసాద్, మునిరాజు ,లక్ష్మయ్య,విరూపాక్షి నవీన్ కుమార్ రెడ్డి,దొరస్వామి, కృష్ణమూర్తి నాయుడు,ప్రశాంతి, ఇందు శేఖర్,మోహన్ రాజ్, దొరసామి నాయుడుతదితరులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677